ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

10.6.2025 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 12 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Siddipet Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

# ఆపరేషన్.. 'కన్నతల్లి'!

- సరిహద్దుల్లో ఉన్న సైనిక సోదరుల కుటుంబానికి వేధింపులు
- 'కోజన్ కొత్తూరు'లో కులసంఘ పెద్దల నుంచి తీవ్ర అవమానం
- 'పాకిస్థాన్ బార్డర్' డ్యూటీ 'సైనికుల వాట్సాప్'కు మద్యం వివరాల బిల్లు
- ఫైన్ తో సహా రూ.63 వేలు వసూలు.. • తెలంగాణ డీజీపీకి సైనికుల ఫిర్యాదు
- 24 గంటల్లో 10 మంది పంచాయితీ పెద్దల రిమాండ్
- మాజీ సైనిక కుటుంబాల సంక్షేమం కోసం 'ఆపరేషన్ కన్నతల్లి'కి శ్రీకారం

06



# హనీమూన్ కేస్‌లో ఇంకో ట్విస్ట్

- తనను ఎవరో కిడ్నాప్ చేశారని సోనమ్ వెల్లడి

04





# కొత్త మంత్రులకు శాఖలు

## శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా..

- అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం
- అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సీఎం

మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం.

**హైదరాబాద్, జూన్ 9:** రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాల జీ, క్రీడలు యువజన శాఖతో పాటు మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మై నింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో

మిగతా 2 లో



# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే పనులు ప్రారంభం
- సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- కమిషన్ ముందు హరీష్ రావు

3

మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని హరీష్‌రావు చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది.



# థాంక్యూ సీఎం సారు..

## సీఎంను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

**హైదరాబాద్, జూన్ 9:** కొత్తగా మంత్రిగా ప్రమాణ-స్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్, శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తమకు అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కూడా వారిని అభినందించారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు విచారణ

02



- విచారణను రికార్డు చేసిన సిట్ అధికారులు
- ట్యాపింగ్‌తో సంబంధం లేదని వెల్లడించినట్లు సమాచారం



# ఆ ఘనత కాంగ్రెస్‌దే

- ఆర్టీసీని గత ప్రభుత్వం పట్టించుకోలేదు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభం

03



# చెలరేగిన మావోయిస్టులు

- ఐఈడీ బాంబు బ్లాస్ట్‌చేసిన మావోయిస్టులు
- ఏఎస్పీ ఆకాశ్‌రావు మృతి
- డీఎస్పీ సహా పలువురు జవాన్లకు గాయాలు

02

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాల్లో మావోయిస్టులు పోలీసులకు ఊహించిన షాక్ ఇచ్చారు. కూబింగ్ చేస్తున్న పోలీసు వాహనాన్ని ఐఈడీతో బ్లాస్ట్ చేశారు. ఈ దుశ్చర్యలో ఏఎస్పీ ఆకాశ్ రావు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. డీఎస్పీతో పాటు మరో సీఐకి కూడా తీవ్ర గాయాలయ్యాయి.

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

మొదటి పేజీ తరువాయి



శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

## పొచ్చెరలో మావోయిస్టు మైలారపు అడెల్లు అంత్యక్రియలు



**నేరడిగొండ:** మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ఇన్‌చార్జి మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ అంత్యక్రియలు ఆయన స్వగ్రామంలో పొచ్చెరలో సోమవారం ఉదయం కుటుంబ సభ్యులు నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు వివిధ సంఘ నేతలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని, వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఆడెళ్లు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డితోపాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్, జూన్ 9 :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

## మల్‌రెడ్డికి బుజ్జగింపులు

**పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు**




**రంగారెడ్డి, జూన్ 9 :** మంత్రివర్గ విస్తరణలో చోటు- దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహానికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

**నేడు బోధన్ బంద్‌కు పిలుపు**

**బోధన్, జూన్ 9:** నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్‌కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

## 11 ఏళ్ల పాలనలో లోపించిన జవాబుదారీతనం: రాహుల్

**న్యూఢిల్లీ, జూన్ 9:** కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో జవాబుదారీతనం లోపించిందని, కేవలం ప్రచారార్భాటమే కనిపిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. వర్తమానం గురించి కేంద్రం మాట్లాడటం మానేసి 2047 గురించి కలలు కంటోందని విమర్శించారు. మహారాష్ట్రలోని థానే జిల్లాలో ప్రయాణికులతో కిక్కిరిసిన లోకల్ ట్రైన్ నుంచి కిందపడి నలుగురు ప్రయాణికులు ఆదివారం మృతిచెందడం, ఆరుగురు గాయపడిన ఘటన అనంతరం రాహుల్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో సంతాపం ప్రకటించారు.

## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీలు

**జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి.. • మంత్రి సీతక్క ఆదేశాలు**



**హైదరాబాద్, జూన్ 9:** అంగన్వాడీలు ఈ నెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు-వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ఎ÷-లాంట్లు-, పెట్రోల్ బంకులు ఏర్పాటు-చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు- పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్దులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు-, ప్లే స్కూల్లకు దీటు-గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను 'సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు- వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల దృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు దృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు విచారణ



**హైదరాబాద్, జూన్ 9:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును పోలీసులు ప్రశ్నించారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ చేపట్టారు. దాదాపు గంటన్నరగా ప్రభాకర్ రావును దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. విచారణ పక్రియను మొత్తాన్ని పోలీసులు వీడియో రికార్డింగ్ పెట్టారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ విచారణ జరిగింది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పందిస్తున్నారా, ఏ మేరకు సమాధానాలు ఇచ్చారో తెలియాల్సి ఉంది. మొత్తానికి తెలంగాణ పాలిటిక్స్‌ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్ రావు సిట్ విచారణ ముగిసింది. సోమవారం విచారణకు వచ్చిన ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు విచారించారు. దాదాపు ఎనిమిది గంటల పాటు- కేసుకు సంబంధించిన ప్రశ్నలతో ప్రభాకర్ రావును ఉక్కిరి బిక్కిరి చేశారు. ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. మళ్లీ జూన్ 11న విచారణకు రావాలని ప్రభాకర్ రావును ఆదేశించారు సిట్ అధికారులు. మీరు, ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురు తరచుగా ఎందుకు భేటీ-అయ్యేవారు..? శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్ఐబీతో సంబంధాలే ఏంటి..? అని పోలీసులు ప్రభాకర్ రావును ప్రశ్నించారు. ప్రభాకర్ రావు మాత్రం తన అఫిడవిట్ లోని అంశాలనే తిరిగి చెప్పినట్లు- తెలిసింది. అసలు తనకు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధమే లేదని.. ఆధారాలు ఉంటే చూపించాలని ఇన్విస్టిగేషన్ ఆఫీసర్లనే ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు- ఆయనపై ఆరోపణలున్నాయి. ప్రభాకర్ రావు విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ బృందం భావిస్తోంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ట్యాపింగ్ జరిగిందనే అంశంపై, అలాగే ఎంతమంది రాజకీయ, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారనే కోణంలో సిట్ ఆయనను విచారించింది. గత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసిన వారి ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినట్లు- ప్రభాకర్ రావుపై ఆరోపణలున్నాయి.

# చెలరేగిన మావోయిస్టులు

**మందుపాతర పేల్చి ఏఎస్పీ హతం**

**ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో ఘటన**





**రాయ్‌పూర్, జూన్ 9:** వరుస ఎన్‌కౌంటర్లతో మావోలు తుడిచిపెట్టుకు పోయారని భావిస్తున్న తరుణంలో వారు విరుచుకు పడ్డారు. మందుపాతరలతో మరోమారు అల జడి సృష్టించారు. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి ఒడిగట్టారు. దోంద్రా సమీపంలో పోలీసు వాహనాన్ని ఐఈడీతో పేల్చేశారు. ఈ ఘటనలో అదనపు ఎస్పీ ఆకాశ్ రావు గిరిపుంజే మృతి చెందారు. డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అదనపు బలగాలు సంఘటనా స్థలికి చేరుకున్నాయి. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. జూన్ 10వ తేదీన మావోయిస్టులు బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసు బలగాలు అప్రమత్తంగా ఉన్నాయి. ఆదివారం మావోలు చిక్వార్ గూడ వద్ద పొక్లెయిన్‌ను దహనం చేశారు. దీంతో ఆ ప్రదేశానికి వెళ్లేందుకు.. కాంటా-ఎరబోరా మార్గంలో ఏఎస్పీ ఆకాశ్‌రావ్, మిగిలిన సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మావోయిస్టులు ప్రెజర్ ఐఈడీని పేల్చారు. దీంతో ఏఎస్పీ తీవ్రంగా గాయపడటంతో.. సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడే ఆయన తుదిశ్వాస విడిచారు. గాయపడిన వారికి కొంటా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిపై ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. ఆకాశ్‌రావ్ మృతికి సంతాపం తెలిపారు. ఆయన యోధుడని కొనియాడారు. ఆయన మృతి విషాద క్షణమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్ర నేత మాడ్వి హిడ్మా సొంత గ్రామం పూవర్తి గ్రామ పటేల్ రామయ్యను శనివారం రాత్రి ఘోరంగా హత్య చేశారు. మావోయిస్టులే ఈ ఘాతుకానికి పాల్పడ్డట్లు- తెలుస్తోంది. దాదాపు 15 మంది పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి పొడిచి చంపారు. అతడు పోలీస్ ఇన్ఫార్మర్ అనే అనుమానంతోనే ఈ ఘాతుకానికి ఒడికట్టినట్లు తెలుస్తోంది. బస్తర్ డివిజన్‌లోని బస్తర్, బీజాపూర్, దంతెవాడ, కాంకేర్, కొండగావ్, నారాయణ్‌పూర్, సుక్మా జిల్లాల్లో మావోయిస్టుల కార్యకలాపాలను కట్టడి చేయగలిగితే దేశంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేయొచ్చుననే లక్ష్యంతో భద్రతా బలగాలు ఇక్కడ ఆపరేషన్లు మొదలుపెట్టాయి. ఛత్తీస్‌గఢ్‌లో 2023లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల్లో 90 శాతం ఈ డివిజన్‌లోనే జరిగాయి. బస్తర్‌పై 'గురి'పెట్టిన బలగాలు మావోయిస్టుల అణిచివేతలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. మరోవైపు ఇంద్రావతి టైగర్ రిజర్వ్‌లో భద్రతా దళాలు నిర్వహించిన ఆపరేషన్‌లో భారీ విజయాలు సాధించాయి. గుండెకోట గ్రామం వద్ద మావోల ప్రధాన కార్యదర్శి బసవరాజు, ఇంద్రావతి టైగర్ రిజర్వులో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ సహా పలువురిని నేల కూల్చాయి.

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే పనులు ప్రారంభం
- సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి



**హైదరాబాద్, జూన్ 9:** మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపిం చారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించ డానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ తెలిపారు. సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, ఢిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.



# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

**ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు**

**జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు**

**ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సింలింగ్**

**కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు**

**కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్**

**హైదరాబాద్, జూన్ 9 :** మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిందని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని డిమాండ్ చేశారు. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారన్నారు.

# మోదీ పాలనను స్వర్ణయుగం

**ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట**

**స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది**

**మోదీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి**



**న్యూఢిల్లీ, జూన్ 9:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశర లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.



# కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ

**గజ్వేల్, జూన్ 9:** ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంకు వెళ్లిన హరీష్ రావు.. కేసీఆర్‌ను కలిశారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, హరీష్ రావు ఇచ్చిన సమాధానాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు- సమాచారం. ఎల్లుండి కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసీఆర్ హాజరుకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ కూడా హాజరైనట్టు- సమాచారం. మరోవైపు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు సైతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో సమావేశం అయ్యారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ ముందు ఎమ్మెల్యే హరీశ్‌రావు విచారణ ముగిసింది. 40 నిమిషాల పాటు- విచారణ జరగగా.. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కమిషన్ మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి దానికి హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై ప్రధానంగా కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించినట్లు- తెలుస్తోంది. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్ రావు చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విచారణలో జూన్ 11న కేసీఆర్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. ప్రాజెక్టు ఆరంభం నుంచి తీసుకున్న నిర్ణయాలు, అంచనాలు, అనుబంధ అభివృద్ధి అంశాలపై పూర్తి వివరాలతో సమాధానం ఇచ్చేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్టు- తెలుస్తోంది.

# సీఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

**రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం**

**బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శలు**



**హైదరాబాద్, జూన్ 9:** లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటు-న్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు- పెట్టారు. తెలంగాణ నుండి డిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

# కుళ్లిన చికెన్‌తో బిర్యానీ

**హైదరాబాద్, జూన్ 9:** హైదరాబాద్ నగరంలో కల్తీ, నాణ్యత లేని ఫుడ్‌తో హోటల్, రెస్టారెంట్ నిర్వాహకులు సామాన్యుల ప్రాణాలు తీస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుస తనిఖీలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. బయట ఫుడ్ తినాలంటేనే భయపడేలా చేస్తున్నారు. ఇష్టారీతిన హోటల్స్ నడుపుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. తాజాగా తార్నాకలోని డెక్కన్ పామ్ రెస్టారెంట్ లో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. రెస్టారెంట్ కిచెన్ అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. కుళ్లిపోయిన చికెన్ తో బిర్యానీ చేస్తున్నట్లు- గుర్తించారు. అలాగే ఎక్స్ పైరీ డేట్ అయిపోయిన ఫుడ్ ఇంగ్రీడియంట్స్ వాడుతున్నట్లు గుర్తించారు. రెస్టారెంట్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు డిప్యూటీ మేయర్ శ్రీలత. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని హోటల్స్, రెస్టారెంట్లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆర్టీసీని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే



**సూర్యాపేట, జూన్ 9 :** గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఓఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్లో వార్తలు..



## సంపాదకీయం



# స్కూళ్లు తెరిచే వేళ.. నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫీజులు వసేలు చేసేసుకున్నాయి. లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పొరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు.

ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పొరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడాపోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించా లి. పేద పిల్లలకు కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పొరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

# హనీమూన్ కేస్‌లో ఇంకో ట్విస్ట్

## తనను ఎవరో కిడ్నాప్ చేశారని సోనమ్ వెల్లడి

తాను తన భర్తను చంపలేదని తెలిపింది. అంతేకాకుండా తననే ఎవరో కిడ్నాప్ చేశారని.. తర్వాత వదిలి వెళ్లిపోయారని ఆరోపించింది. అయితే ప్రియుడితో కలిసి సోనమ్.. తన భర్తను చంపించిందని ఆరోపణలు రాగా.. ఆమెతోపాటు ప్రియుడిని కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఇప్పుడు సోనమ్ చెప్పిన విషయాలతో పోలీసులు మరింత జాగ్రత్తగా దర్యాప్తు చేస్తున్నారు.



**న్యూ ఢిల్లీ, జూన్9:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్‌కు చెందిన నవ దంపతుల అదృశ్యం ఘటన కీలక మలుపులు తిరుగుతున్నది. హనీమూన్‌లో భర్త రాజా రఘువంశీని సుపారీ ఇచ్చి మరీ హత్య చేసినట్లు ఆరోపణలపై అరెస్టయిన సోనమ్ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే పోలీసుల అదుపులో ఉన్న సోనమ్.. తాను నిందితురాలిని కాదని విచారణలో చెప్పినట్లు తెలిసింది. తనను కిడ్నాప్ చేశారని చెప్పినట్టు పోలీసులు వర్గాలు తెలిపాయి. "నేను నిందితురాలిని కాదు. నన్ను ఎవరో కిడ్నాప్ చేశారు. ఆ తర్వాత గాజీపుర్‌లో వదిలేసి వెళ్లిపోయారు. అక్కడినుంచే నేను మావాళ్లకు ఫోన్ చేశా" అని సోనమ్ విచారణలో వెల్లడించినట్లు పోలీసులు వర్గాలు చెప్పాయి. అయితే గాజీపుర్‌లోని ఓ హెూటల్ వద్ద నుంచి ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. ఆ విషయాన్ని హెూటల్ సిబ్బంది కూడా తెలిపారు. తన ఫోన్ నుంచే ఆమె వాళ్ల కుటుంబసభ్యులతో మాట్లాడినట్లు చెప్పారు. రాత్రి ఒంటి గంట వేళ ఆమె మా దాబా వద్దకు ఏడ్చుకుంటూ వచ్చిందని పేర్కొన్నారు. సోనమ్ మానసిక పరిస్థితి సరిగా లేనట్లు అనిపించిందని అన్నారు. మరోవైపు, సోనమ్ బాయ్‌ఫ్రెండ్‌గా అనుమానిస్తున్న రాజ్ కుశ్వాహా అనే వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. కుశ్వాహాతో ఆమె తరచూ మాట్లాడుతుందని ఇప్పటికే మృతుడు రాజా రఘువంశీ సోదరుడు మీడియాకు చెప్పారు. అయితే సోనమ్ సోదరుడు గౌరవ్ నిర్వహిస్తున్న ఓ కంపెనీలో అతడు అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. కేసులో అరెస్టయిన మరో ఇద్దరు కూడా అదే కంపెనీలో పనిచేస్తున్నారని సమాచారం. ఇండౌర్‌కు చెందిన రాజ్ కుశ్వాహాకు సోనమ్‌తో కొంతకాలంగా సాన్నిహిత్యం ఉందని, అతడి ప్లాన్ ప్రకారమే భర్తను హత్య చేసి ఉంటుందనే ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అసలేం జరిగింది?

ఇండౌర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది రాజా రఘువంశీ ఫ్యామిలీ. మే 11న సోనమ్‌తో అతడికి వివాహం జరిగింది. 20న హనీమూన్ కోసం ఇద్దరూ మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత కనిపించకుండా పోయారు. అయితే అక్కడికి 11 రోజుల తర్వాత రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోయలో పోలీసులు గుర్తించారు. గాయాలు ఉండటంతో హత్యగా అనుమానించారు. అప్పటి నుంచి సోనమ్ కోసం గాలించగా, గాజీపుర్‌లో అదుపులోకి తీసుకున్నారు.

### భార్యనే చంపించిందంటే నమ్మలేక పోయా: డిప్యూటీ సీఎం

హనీమూన్‌కు వచ్చిన జంట అదృశ్యం కేసులో భర్తను నవ వధువే హత్య చేయించిందన్న వార్త తనను షాకింగ్‌కు గురిచేసిందని మేఘాలయ డిప్యూటీ సీఎం ప్రిస్టోన్ త్యాన్‌సాంగ్ అన్నారు. పర్యాటకులకు తమ రాష్ట్రం సురక్షితమైన ప్రాంతమని చెప్పారు. 'ఈ ఘటన గురించి తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇది నాకు నమ్మశక్యం కాలేదు. తొలుత నాకు సమాచారం రాగానే.. ఇది నిజమని అనుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజల తరఫున ప్రతిఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా. పర్యాటకులకు మేఘాలయ సురక్షితమైన ప్రదేశం. దయచేసి రండి. సురక్షిత ప్రదేశం కాదంటూ కొందరు వ్యతిరేక ప్రచారం చేశారు. కానీ, నన్ను నమ్మండి. పర్యాటకులకు ఇది సురక్షితమైన రాష్ట్రం అన్నారు. అసలు ఈ కేసులో అసలేం ఏం జరిగిందో కచ్చితంగా తెలుసుకొనేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. హనీమూన్‌కు వచ్చిన నవదంపతుల అదృశ్యం కేసులో మిస్టరీని ఛేదించేందుకు పోలీసులు నిద్రల్లేని రాత్రులు గడిపారని డిప్యూటీ- సీఎం అన్నారు. ఈ దారుణ ఘటనలో ప్రమేయం ఉన్న వారిని గుర్తించి అరెస్టు చేయగలి గామని తెలిపారు. మరోవైపు, రాజా రఘువంశీ శరీరంపై అనేక గాయాలు ఉన్నట్లు- పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. ముఖ్యంగా తలపై రెండు చోట్ల తీవ్ర గాయాలను గుర్తించినట్లు- నివేదికలో వైద్యులు పేర్కొన్నారు.



# స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై,జూన్9:** దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుసగా నాలుగో రోజు ర్యాలీ కొనసాగింది. ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తర్వాత మార్కెట్లు పుంజుకున్నాయి. సీఆర్ఆర్ తగ్గింపు తదితర నిర్ణయాలు మార్కెట్‌లో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ క్రమంలో వారంలోని తొలిరోజైన సోమవారం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే 30-షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 82,574.55 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,369.24 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 82,669.00 పాయింట్లకు పెరిగింది. చివరకు 256.22 పాయింట్లు పెరిగి 82,445.21 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 100.15 పాయింట్లు- పెరిగి.. 25,103.20 పాయింట్ల వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,667 షేర్లు లాభపడగా.. 1,374 షేర్లు పతనమయ్యాయి. రియల్టీ మినహా అన్ని ఇతర రంగాల సూచీలు ఐటీ-, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, పీఎస్‌యూ బ్యాంక్ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు జంప్ చేశాయి. బజాజ్ ఫైనాన్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, జియో ఫైనాన్షియల్, -టె-ంట్ నిఫ్టీలో ప్రధాన లాభాలను ఆర్జించగా, ఐసీఐసీఐ బ్యాంక్, -టైటాన్ కంపెనీ, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్, ఎటర్నల్ నష్టపోయాయి. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ మునుపటి సెషన్‌లో రూ.451.13 లక్షల కోట్ల నుంచి రూ.455.11 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద రూ.3.9 లక్షల కోట్ల లక్షల కోట్లకు పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ రికార్డు స్థాయిలో కొనసాగింది. ఇండెక్స్ 57,049.50కి చేరుకుని 0.5 శాతం లాభపడింది. గోద్రేజ్ ఇండస్ట్రీస్, మణప్పురం ఫైనాన్స్, ఎంసీఎక్స్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముత్తూట్ ఫైనాన్స్, లారస్ ల్యాబ్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, నువామా వెల్త్, హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, బజాజ్ ఫైనాన్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, ఎస్‌బీఐ కార్డ్స్, సిటీ- యూనియన్ బ్యాంక్, నిప్పాన్ లైఫ్, ఎల్‌టీ- ఫైనాన్స్, అనుపమ్ రసాయనన్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, ఎస్ఆర్ఎఫ్ సహా 170 కంటే ఎక్కువ స్టాక్స్ బీఎస్ఈలో 52 వారాల గరిష్టాన్ని తాకాయి.

# ఫుడ్ డెలివరీ విభాగంలోకి ర్యాపిడో




**న్యూఢిల్లీ, జూన్ 9:** మన దేశంలో ఫుడ్ డెలివరీ విభాగంలో స్విగ్గీ, జొమాటో జోరు కొనసాగిస్తున్నాయి. ఈ విభాగంలోకి ప్రవేశించడానికి మరికొన్ని సంస్థలు ప్రయత్నించినప్పటికీ నిలదొక్కుకోలేకపోయాయి. ఆయా సంస్థల వైపు రెస్టారెంట్లు మొగ్గు చూపకపోవడంతో అవి విఫలమయ్యాయి. అయితే బైక్, ట్యాక్సీ సర్వీసులను అందిస్తున్న ర్యాపిడో త్వరలోనే ఫుడ్ డెలివరీ విభాగంలో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతోంది. రెస్టారెంట్ల నుంచి చాలా తక్కువ కమిషన్ తీసుకునేలా ర్యాపిడో ఫిక్స్‌డ్ కమిషన్ మోడల్‌ను అనుసరించబోతోంది. దీంతో స్విగ్గీ, జోమాటో ఆందోళనకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రెండు సంస్థల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. స్విగ్గీ, జొమాటో సంస్థలు ప్రస్తుతం హోటళ్లు, రెస్టారెంట్ల నుంచి 16-30 శాతం కమిషన్ తీసుకుంటున్నాయి. అయితే ర్యాపిడో మాత్రం 8-15 శాతం కమిషన్‌ను మాత్రమే తీసుకునేందుకు హోటళ్లు, రెస్టారెంట్లతో ఒప్పందం కుదుర్చుకుందని తెలుస్తోంది.



# కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

## అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 9 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ- వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

# ముంబైలో ఘోర విషాదం

## పట్టాలు దాటుతుండా ఐదుగురు దుర్మరణం



**ముంబై,జూన్ 9:** రైలులో నుంచి జారీ పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం ముంబయి లోకల్ ట్రైన్ లో చోటు-చేసుకుంది. సోమవారం ముంబయి లోకల్ ట్రైన్‌లో ప్రయాణికులు కిక్కిరిసిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు- తెలుస్తోంది. ముంబైలో రద్దీగా ఉన్న లోకల్ రైలు నుండి పడి ఐదుగురు ప్రయాణికులు మరణించారని రైల్వే అధికారులు తెలిపారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్, కసారా లోకల్ ఒకదానికొకటి దాటుతున్న సమయంలో ముంబ్రా-దివా రైల్వే స్టేషన్ల మధ్య ఈ సంఘటన జరిగింది. రద్దీ కారణంగా పలువురు ప్రయాణికులు జారీ పట్టాలపై పడటంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా మరికొంత మందికి గాయాలయ్యాయి. వెంటనే వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తాళాలు వేసిన ఇండ్లే టార్గెట్

## దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల రిమాండ్

### పేట డీఎస్పీ నల్లపు లింగయ్య



**నేటి సాక్షి నారాయణపేట జూన్ 9 :** నారాయణపేట జిల్లా లోని మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడు తున్న ఇద్దరు నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని సోమవారం మధ్యాహ్నం ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో డిఎస్పి నల్లపు లింగయ్య నిందితుల వివరాలు వెల్లడించారు. మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన సుబ్బమ్ గారి విష్ణువర్ధన్ రెడ్డి అనే వ్యక్తి తేది: 11.11.2024 నాడు వివాహానికి హాజరై తిరిగి వచ్చే సరికి ఇల్లు తాళం పగలగొట్టి దొంగతనం జరిగింది అనే ఫిర్యాదు మేరకు మక్తల్ ఎస్సై కేసు నమోదు చేయగా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాలతో డీఎస్పీ పర్యవేక్షణలో మక్తల్ సీఐ, ఎస్సై క్రైమ్ పార్టీతో దర్యాప్తు ప్రారంభించారు. నారాయణపేట రోడ్ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా మక్తల్ పోలీసులు పట్టుకొని విచారించగా వారి పేరు ఏ 1 మహమ్మద్ గౌస్ తండ్రి నబీ సబ్, వయస్సు 25 సంలు, నటరాజ్ కాలనీ, సింధనూర్ టౌన్ రాయచూరు, జిల్లా కర్ణాటక రాష్ట్రం. ఏ 2 రాయచూర్ హనుమంత తండ్రి ఈశ్వరప్ప వయస్సు 38 సం.లు దేవదుర్గ గ్రామం, రైచూర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారూ, తాళం వేసిన ఇండ్లనే టార్గెట్ చేసి మొదటగా రక్కీ చేసి తర్వాత దొంగతనాలకు పాల్పడుతుండేవారని వీరు అంతర్రాష్ట్ర నేరస్తులను ఉమ్మడి జిల్లాలో మహబూబ్ నగర్, దేవరకద్ర, మరికల్, మక్తల్ లో దొంగతనాలు చేశారని, కర్ణాటక రాష్ట్రంలో కూడా దొంగతనాలకు పాల్పడ్డారని, అనేక కేసులలో ముద్దాయిలుగా ఉండి జైలు కూడా వెళ్లొచ్చారని వారి వద్ద నుండి 05 తులాల బంగారాన్ని రికవరీ చేయడం జరిగిందని వాటి విలువ సుమారు రూ, 4,50,000/- రూపాయలు ఉంటుందని డిఎస్పి గారు తెలిపారు. ఇలా పలు దొంగతనాల కేసులలో దొంగలు ఉన్న వీరిని ఈరోజు రిమాండ్ తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు. దొంగతనం కేసులను ఛేదించిన వారిలో మక్తల్ సీఐ రామ్లాల్, ఎస్సైలు భాగ్యలక్ష్మి రెడ్డి, నవీద్, క్రైమ్ పోలీసులు అశోక్, శ్రీకాంత్, నరేష్, శశి మొదలగు వారిని డీఎస్పీ అభినందించారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు



- **గుమ్మడిదల మండలం, మున్సిపల్ పరిధిలో రూ.12.50 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**
- **ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి**

**నేటి సాక్షి, గుమ్మడిదల:** అభివృద్ధి అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం లోని పలు గ్రామాలతో పాటు, మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి దేవాలయం నుండి గుమ్మడిదల వరకు రూ. 2.90 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బిటీ రోడ్డు, అన్నారం నుండి ఎక్స్ సర్వీస్మెన్ కాలనీ వరకు రూ .1.10 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు, కొత్తపల్లి నుండి నాగిరెడ్డి గూడ మీదుగా శివాయి గూడ వరకు రూ 1.80 కోట్లతో చేపట్టనున్న బిటీ రోడ్డుకు, గుమ్మడిదల నుండి నాగిరెడ్డి గూడ మీదుగా కొత్తపల్లి వరకు రూ . 2.05 కోట్లతో చేపట్టనున్న బిటీ రోడ్డు పనులకు, రామిరెడ్డి బావి నుండి కానుకుంట వయా వీరారెడ్డిపల్లి-మొల్లగూడ వరకు రెండు రూ. 1.40 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కానుకుంట నుండి సికింద్లాపూర్ దేవాలయం వరకు రూ .1. 85 కోట్ల బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్మడిదల జాతీయ రహదారి నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వంతో చర్చించి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు అయినప్పుడే సత్ఫలితాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన సంక్షేమ పథకాలను సైతం పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందిస్తున్నామని తెలిపారు. రహదారుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలూ లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సురేష్, షేక్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయకులారా మీ కపట నాటకాలను కట్టిపెట్టండి

- **చిత్తనూరు పోరాట కమిటీ నాయకులు**



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 9 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని చిత్తలూరు స్టేజి వద్ద వెలిసిన చిత్తనూరు విత్తనాల కంపెనీని, అదేవిధంగా గద్వాల జిల్లాలోని పెద్దదన్వాడ గ్రామంలో వెలిసిన విత్తనాల కంపెనీలను వెంటనే ఎత్తివేయాలని, మూసివేయాలని చిత్తనూరు విత్తనాల కంపెనీ ఉమ్మడి పాలమూరు జిల్లా పోరాట డి చంద్రశేఖర్ కోరారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 జూన్ 05న పెద్ద ధన్వాడ ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున కదిలి ఇథనాల్ కంపెనీ నిర్మాణం ను అడ్డుకున్నారు. రైతులు, రైతు కూలీలు, ప్రజల యొక్క జీవనోపాధి వ్యవసాయాన్ని దెబ్బతీసి కాలుష్యాన్ని వెదజల్లే ఇథనాల్ కంపెనీ మాకు వద్దని గత సంవత్సర కాలంగా పెద్ద ధన్వాడ పరిసర గ్రామాల ప్రజలు పోరాడుతున్నారు. ధర్నాలు చేశారు. సభలు, సమావేశాలు జరిపారు. చివరాఖరకు నిరాహార దీక్షలు కూడా చేశారు. ఆ నిరాహార దీక్షల సందర్భంగా నేడు అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ గారు పెద్ద ధన్వాడ ఇథనాల్ కంపెనీ రద్దు చేయిస్తానని హామీ ఇచ్చి నిరాహార దీక్షలను విరమింప చేశారు. బాధిత ప్రజలను పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారి దగ్గరికి తీసుకెళ్లి రద్దు చేస్తున్నామనే వాతావరణాన్ని కలిగించారు. అలంపూర్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే విజయుడు గారు కూడా ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాటానికి మద్దతు ఇచ్చారు. స్థానిక బిజెపి నాయకులు కూడా నిరాహార దీక్షలో పాల్గొని ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా అన్ని రాజకీయె పార్టీలు ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా ఉంటే, హఠాత్తుగా కంపెనీ యజమానులు జూన్ 05న ఇథనాల్ కంపెనీ నిర్మాణం కు ఎందుకు పూనుకున్నట్లు? ప్రధానంగా నేడు అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకుండా ఇథనాల్ కంపెనీ యజమానులు కంపెనీ నిర్మాణానికి ఎందుకు సాహసిస్తారు? చిత్తనూరు ఇథనాల్ కంపెనీ విషయంలో కూడా నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇథనాల్ వ్యతిరేక పోరాటానికి మద్దతు తెలపడమే కాకుండా మా పార్టీ అధికారంలోకి వస్తే చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేస్తామని హామి ఇచ్చింది. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా ఆ ఊసే ఎత్తకుండా బాధిత ప్రజలను మోసం చేసింది. అంతేకాకుండా రైతులపై రౌడీ షీట్ లు తెరిచింది. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ చిత్తనూరు ఇథనాల్ కంపెనీకి వ్యతిరేకంగా పోరాడుతున్న రైతులపై అమానుషంగా లాఠీచార్జ్ చేసింది. బాధిత రైతులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధించింది. కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి పార్టీ ఇథనాల్ ఈ-20 పాలసీని తెచ్చింది. గతాన్ని మర్చిపోయిన బిజెపి పార్టీ నేడు మాట మార్చి పెద్ద ధన్వాడ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని పెద్ద గొంతుతో అరు-స్తున్నది. బిఆర్ఎస్ పార్టీ కూడా అధికారంలో ఉన్నప్పుడు ఇథనాల్ కంపెనీకి మద్దతు ఇచ్చి అధికారం పోయేసరికి మాట మార్చి పెద్ద ధన్వాడ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని మాట్లాడుతున్నది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికారంలో ఉన్నప్పుడు మరొక లాగా వ్యవహరించే ఈ రాజకీయ పార్టీల ముసుగులను తొలగిద్దాం. వాళ్ల అసలు రంగును బయటపెడదాం. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల కపట నాటకాలు ఇంకా ఎన్ని నాళ్ళు భరిద్దాం. వారి ఆటలకు ఫుల్ స్టాప్ పెట్టేద్దాం. బలమైన ప్రజా పోరాటాలను నిర్మిద్దాం. ప్రజాపోరాటాల ద్వారనే స్తంభంపల్లి(జగిత్యాల జిల్లా), దిలావర్ పూర్(నిర్మల్ జిల్లా) ఇథనాల్ కంపెనీలను రద్దు చేయించిన ప్రజల పోరాట పటిమను మరొక్కసారి గుర్తుచేసుకుందాం. ప్రజాస్వామ్యంలో మెజార్టీ ప్రజల అభిప్రాయాలే నిర్ణయాలుగా మారాలి తప్ప పిడికెడు మంది అభిప్రాయాలు ఎంతమాత్రం కాదు. ప్రజలు కేవలం ఓట్లు వేసే యంత్రాలు కాదు నిర్ణయాలు తీసుకునే ప్రభువులు కూడా. ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు అని రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు గుర్తుంచుకోవాలి. ఈ సమావేశంలో చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ. జే చక్రవర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి, ఎం వెంకట్రాములు పాలమూరు అధ్యయన వేదిక, డి చంద్రశేఖర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కుల నిర్మూలన పోరాట సమితి, మన్యంకొండ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ ఫ్రంట్, పృధ్వి అంబేద్కర్ సంఘం నాయకులు, ఎక్లాస్పూర్ రైతు మండలి నాయకులు రామచంద్రయ్య, మల్లేష్, మధు, ఎస్ లక్ష్మయ్య అలీసాబ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లకు నిధులు మంజూరు చేయించండి




**నేటిసాక్షి,నారాయణపేట జూన్ 9 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్ల కు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని దూదిపాలి తిమ్మప్ప కోరారు. మరికల్ లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణానికి గాను రూ,15 లక్షల రూపాయలు ఖర్చయ్యాని ఆయన వివరించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద దాదాపు 15 మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వం రెండు బోర్లు మంజూరు చేయించాలని ఆయన అధికారులను కోరారు. పేట జిల్లా అధికారులు స్పందించి నిధులు మంజూరు చేయించాలని ఆయన కోరారు.

## కాళేశ్వరంపై అసత్య ప్రచారాలు



**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట భూక్యా రవినాయక్ జూన్ 09 :** తెలంగాణ జాతి పీత ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,భారాస అధినేత శ్రీ కేసీఆర్ గారికి కాళేశ్వరం కమిషన్ పిసి ఘోష్ ఈ నెల 11వ తేదీన కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులు ఇచ్చిన సందర్భంగా. శ్రీ కేసీఆర్ గారికి మద్దతుగా 11వ తేదీన మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న భారాస పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరు ఉదయం 9.00 గంటలకు తెలంగాణ భవన్ తరలిరావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్**



**నేటి సాక్షి, బెజ్జంకి:** మండలంలోని దాచారం గ్రామములో సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్దిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేసారు. బోడిగే సుమలత ఇల్లు నిర్మాణం కొరకు భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని, నిబంధనల ప్రకారం సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బైర సంతోష్, పెంట మీద వెంకన్న, అట్ల పోచయ్య, భాస్కర్ పరశురాములు, రాజమల్లు, సంతోష్, రాములు, రమేష్, రాజేశం, శ్రీను, నరసయ్య, తిరుపతి, సంజీవరావు, అజయ్, కిష్టయ్య, దుర్గయ్య, ఐలయ్య, మల్లయ్య, రజాక్, ఉదయ్, మల్లేశం, పోశయ్య, బాలనర్సు, లింగం నరసయ్య పాల్గొన్నారు.

## అతిథి ఉపాధ్యాయురాల పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

**నేటి సాక్షి,వేమనపల్లి :** వేమనపల్లి కేజీబీవి యందు ఇంటర్లో ఎంఎల్ టి బోధన చేయుటకు పూర్తి తాత్కాలిక పద్ధతిలో అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ మయూరి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఎంఎల్ టి ఆంగ్లంలో బోధించేందుకు అనుభవం కలిగిన ఉపాధ్యాయురాలు కావాలని పేర్కొన్నారు. ఇంగ్లీష్, ఎంఎల్ టి కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈనెల 10,11 తేదీల యందు అర్హత అనుభవం పత్రాలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తిగా మెరిట్ ఆధారంగా పోస్ట్ లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు

## పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**- కృతజ్ఞతలు తెలిపిన బైర సంతోష్**



**నేటి సాక్షి, బెజ్జంకి :** మండలంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, సీఎం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డికి బైర సంతోష్ కృతజ్ఞతలు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి అవుతుందని, మంజూరైన ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు త్వరగా ఇల్లు పూర్తి చేసుకోవాలని, నిబంధనల ప్రకారం సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని సంతోష్ సూచించారు.

# ఆపరేషన్.. 'కన్నతల్లి'!

- సరిహద్దుల్లో ఉన్న సైనిక సోదరుల కుటుంబానికి వేధింపులు
- 'కోజన్ కొత్తూరు'లో కులసంఘ పెద్దల నుంచి 'తల్లీ-కోడలు'కు తీవ్ర అవమానం
- మద్యం ఖర్చులు తక్షణమే కట్టాలని 9 గంటలపాటు పంచాయితీ
- 'పాకిస్థాన్ బార్డర్' డ్యూటీ 'సైనికుల వాట్సాప్'కు మద్యం వివరాల బిల్లు
- ఫైన్ తో సహా రూ.63 వేలు వసూలు
- తెలంగాణ డీజీపీకి సైనికుల ఫిర్యాదు
- 24 గంటల్లో 10 మంది పంచాయితీ పెద్దల రిమాండ్
- మాజీ సైనిక కుటుంబాల సంక్షేమం కోసం 'ఆపరేషన్ కన్నతల్లి'కి శ్రీకారం







'తండ్రి.. కానరాని లోకాల్లో.. కన్నకొడుకులిద్దరూ దేశరక్షణ విధుల్లో.. పుట్టి పెరిగిన ఊరి కుల సంఘపెద్దలు 'కుల సంఘ సభ్యత్వం' చెల్లించాలని.. ఆలస్యమైందని.. తాము తాగిన మద్యం బిల్లుకట్టాలని.. ఆ తల్లీ-కోడళ్లను ఏకంగా 9 గంటలపాటు పంచాయితీలో నిలబెట్టి అవమానించిన సంఘటన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం 'కోజన్ కొత్తూరు'లో జరిగింది. ఇదేం న్యాయం.? ఉన్నఫళంగా అంత సొమ్ము ఎలా కట్టేద్ది? ఒకరోజు గడువు ఇవ్వాలని కోరినందుకు ఫైన్ తో సహా రూ.63 వేలు కట్టించుకున్న పంచాయితీ పెద్దలపై 'అవమానింపబడ్డ-సైనికులు' డిజీపీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆగ్రహించిన డీజీపీ జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ను ఉన్నపళంగా వారందరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపాలని ఆదేశించారు. ఆఆగమేఘాల మీద స్పందించిన ఎస్పీ.. 'మెట్ పల్లి' డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్, ఎస్ఐ అనిల్ ఆధ్వర్యంలో 13 మంది పంచాయితీ పెద్దల్లో 10 మందిని రిమాండ్ కు పంపించడం జగిత్యాల జిల్లాలో చర్చానీయాంశమైంది.

- రాధారపు నర్సయ్య (నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో)

## వెలుగులోకి వచ్చిందిలా..



గ్రామీణ ప్రాంతాల్లో 'వీడీసీ'లు సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతూ.. కులబహిష్కణ.. గ్రామ బహిష్కరణ శిక్షలు విధించడంతో పాటు గ్రామాల్లో విచ్చలవిడిగా 'బెల్ట్ షాపుల' నిర్వహణకు అనుమతులనిస్తూ.. నచ్చనివారికి లక్షల రూపాయల జరిమానాలు వేస్తూ.. ఆ సొమ్ముతో 'మందు-విందు'లతో జల్సాలు చేస్తున్నారు. వీరి ఆగడాలకు ఊరిలో ఏ ఒక్కరూ ఇదేమని ప్రశ్నించే సాహసం చేయరు. ఒకవేళ అలా సాహసించినవారి గతి ఏమవుతుందో పల్లె ప్రజలందరికీ తెలుసు. వారు విధించిన శిక్ష అనుభవించేవారు గానీ.. సాటి వారు గానీ.. బయటకు చెప్పరు. ఇలాంటివి ఇంకా జరుగుతూనే ఉన్నాయని పోలీసులకు తెలిసినా 'లైట్'తీసుకుంటరు.. మాకెందుకా తలనొప్పని అన్నీ తెలిసిన 'మీడియా' కూడా చాలా సందర్భాల్లో 'నవరంధ్రాలు' మూసుకుని ఉంటుంది.. గాలికి పోయె కంపను ఎందుకు తగిలించుకునుడని.! ఇదిగో ఇలాంటి సందర్భంలోనే.. 'ఆపరేషన్ సిందూర్'లో పాల్గొన్న ఓ సైనిక సోదరుల కుటుంబం ఈ 'కులసంఘ పెద్దల దాష్టికానికి' బలైంది. అయినా.. ఆ విషయం స్వయంగా బాధిత సైనికుడు డీజీపీకి ఫిర్యాదు చేసి పంచాయితీ పెద్దలను రిమాండ్ కు పంపించే వరకు వచ్చినా.. ఈ దారుణ ఘటన బయటకు పొక్కలేదంటే జనాలకు.. రాజకీయ నాయకులకు.. మీడియాకు ఎంతటి సామాజిక స్పృహ ఉందో స్పష్టమవుతోంది. స్వయంగా తనకు జరిగిన అవమానాన్ని 'మీడియా' ముందుకు వచ్చి చెప్పడంతో 'ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## సైనికుడి 'తల్లీ-మరదలి'ని 9 గంటలపాటు ఎండలో నిలబెట్టి..

కులపెద్దల అన్యాయాన్ని ప్రశ్నించినందుకు తన తల్లిని..తన తోడబుట్టిన సోదరుడి భార్యను పంచాయతీ పెట్టి 9 గంటలపాటు రోజంతా ఎండలో నిల్చోబెట్టారని ఆర్మీ సుబేదార్ ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫిర్యాదుపై స్పందించి చర్యలు తీసుకున్న పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.అఖిల భారతీయ పూర్వ సైనిక్ సేవా పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ కల్నల్ శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ సుబేదార్ మేజర్ పీఎస్ ఎన్ స్వామి, మాజీ సైనికుల సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బి.సురేందర్ రెడ్డిలతో కలిసి ఆర్మీ సుబేదార్ తోట రమేష్ మాట్లాడారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూరు చెందిన తాను ఆపరేషన్ సింధూర్'లో..తన సోదరుడు తోట నరేష్ కాశ్మీర్ బార్డర్ ఆర్మీలో విధులు నిర్వర్తిస్తున్నామని తెలిపారు. తాము ఆపరేషన్ సిందూర్లో విధులు నిర్వహిస్తున్న సమయంలోనే తన తల్లి భాగ్యలక్ష్మీ, మరదలు వివక్షకు గురయ్యారని అన్నారు. తండ్రి మృతితో తమ 'మున్నూరు కాపు సంఘం'లో తనకు సభ్యత్వం రాగా, సోదరుడికి సభ్యత్వం అడిగితే రూ.50వేలు అడిగారని, అందుకు ఒకరోజు గడువు అడిగితే కుల పెద్దలు తన తల్లిని 'తాగిన మైకం'లో అసభ్య పదజాలంతో దూషించారని తెలిపారు.అప్పటికప్పుడు అది ఎంత పెద్ద మొత్తం ఎలా తెచ్చేదని చెప్పినా వినలేదని.. అప్పటికప్పుడు ఊళ్లో అప్పులు తెచ్చి కట్టినట్టు తెలిపారు."సరిహద్దుల్లో ఉన్న సైనికుల తల్లి పైకి మద్యం తాగి దూషించడం ఎంత పెద్ద నేరమో తెలుసా.? విలువ లేని జీవితం ఉన్నా ఒకటే..లేకున్నా ఒకటే..".! అని తాను వాట్సప్ మెసేజ్ పెట్టినందుకు, కులపెద్దలు గ్రామంలో పంచాయితీ పెట్టి తన తల్లిని ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలుచోబెట్టి అవమానించడమే గాక 'అదనంగా' రూ.5000 జరిమానా విధించారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మద్యం బిల్లు వాట్సాప్‌లో..




ఇందులో 204 క్వార్టర్ల విస్కీ.. 34 బీర్లు.. 94 కూల్ డ్రింక్స్ చొప్పున మొత్తం జరిమానాతో సహా కలిపి రూ.63,000 బిల్లు కట్టాలని 'వాట్సాప్'లో పంపించడంతో 'పంచాచితీ' డీజీపీ దృష్టికి సైనికుడి ఫిర్యాదు తీసుకెళ్లారు. 'ఆపరేషన్ సిందూర్' ముగిసిన తర్వాత తాను సెలవుపై స్వగ్రామానికి వచ్చి, అన్యాయంపై డీజీపీకి ఫిర్యాదు చేశానని వివరించారు. డీజీపీ ఆదేశాల మేరకు పోలీసులు సత్వరమే స్పందించి 13 మందిపై కేసు నమోదు చేశారని అన్నారు. అందుబాటులో ఉన్న 10 మంది కుల పెద్దలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినందుకు పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఒక కమిటీ వేసి వాటిని పరిష్కరించాలని రిటైర్డ్ కల్నల్ శ్రీనివాస రావు అన్నారు. 33 జిల్లాల్లో సైనిక్ సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.

## ప్రాణత్యాగం చేసే మాకు దొరికే గౌరవం ఇదేనా?






దేశ సరిహద్దుల్లో శత్రువులతో ప్రాణాలకు తెగించి యుద్ధం చేసే తమకు..ప్రజల నుంచి దొరికే గౌరవం ఇదేనాంటూ జవాన్ రమేష్ ప్రశ్నించారు. తాము యుద్ధంలో మరణిస్తే వస్తే పతకాలో.. ఎక్స్ గ్రేషియా'నో కాదని.. తాము బతికున్నప్పుడు లభించే 'గౌరవ-మర్యాద'లె మమ్మల్ని సంతోషపెడతాయని రమేష్ అభిప్రాయపడ్డారు. తమ లాంటి సైనికుల కుటుంబాలకు చాలా చోట్ల రకరకాల అవమానాలు ఎదురవుతున్న దృష్ట్యా మా 'మాజీ సైనికుల' సంక్షేమం కోసం 'ఆపరేషన్ కన్నతల్లి'కి శ్రీకారం చుడుతున్నట్టు ప్రకటించారు.

## సైనికుల గోసలనూ పట్టించుకోండి




దేశం మీద అభిమానంతో సైన్యంలో చేరి..ప్రాణాలను సైతం త్యాగం చేసి సరిహద్దుల్లో కాపలా కాసే మాకు సమాజంలో ఎందుకింత చిన్నచూపు అని కల్నల్ శ్రీనివాస్ రావు ప్రశ్నించారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే జీవో ప్రకారం తమకు 5 ఎకరాల అసైన్డ్ భూమి కేటాయిస్తారని ఆశపడితే.. జిల్లా కలెక్టర్లు అసైన్డ్ భూములు లేవంటున్నారని.. రాష్ట్రాలు విడిపోయినపుడు అసైన్డ్ భూములు కూడా గోదాట్లో కొట్టుకుపోయాయాని మేజర్ సూబేదార్ బీఎస్ఎన్ స్వామి నిలదీశారు. సైనికులకు-ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాల్సిన డైరెక్టర్ 11 ఏళ్లుగా పాతుకుపోయారని.. లక్షల రూపాయలు జీతం తీసుకుంటూ సాటి మాజీ సైనికులను టార్చర్ పెడుతున్నా పట్టించుకునే పాలకుల్లేరని ఆరోపించారు. మాజీ సైనికుల కోసం 33 జిల్లాల్లో 'సైనిక్ బోర్డు'లను ఏర్పాటు చేయాలని.. కల్నల్ శ్రీనివాస్ రావు కోరారు. తమ సంక్షేమ సంఘంలో 1,30,000 మంది సభ్యులం ఉన్నామని.. వీరి సమస్యలు పరిష్కరించేందుకే తాము ఈ బాధ్యతలు తీసుకున్నామని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని మేజర్ సురెందర్ రెడ్డి పేర్కొన్నారు. తమకు చిన్న చిన్న సమస్యలే ఉంటాయని.. వాటిని పరిష్కరించుకునే క్రమంలో కొందరు పోలీసులు.. రెవెన్యూ అధికారులు కూడా తమను చిన్నచూపు చూడటం మాకు బాధగా ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సైనికుల కుటుంబాలకు తోడుగా ఉండేందుకే 'ఆపరేషన్ కన్నతల్లి'ని రూపొందించినట్టు ప్రకటించారు.

---

## మరికల్ లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

పేట జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి





**నేటి సాక్షి,వేమనపల్లి:** నారాయణపేట జిల్లాలోని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరికి రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు గాను మరికల్ మండల కేంద్రంలో వస్తా వద్ద పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించి బాణసంచాలను కాల్చారు. పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఎస్సీలకు బీసీలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గొల్ల కృష్ణయ్య, మండల అధ్యక్షులు వెలగొంది వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మరికల్ మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, మండల నాయకులు విజయ కుమార్ రెడ్డి, గుప నర్సింలు, రామకృష్ణారెడ్డి, టైసన్ రఘు, రామకృష్ణ, జి ఆంజనేయులు, తిరుమలయ్య బొంత మొగులయ్య, ఏ. అంజనేయులు సత్తన్న, చెన్నయ్య గోవర్ధన్, ఎన్ఎస్ యూ ఐ జిల్లా నాయకులు అన్వర్,కే, డి,ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణి



**నేటి సాక్షి,వేమనపల్లి :** మండలంలోని నీల్వాయి రైతు వేదికలో సోమవారం రోజున తహసీల్దార్ సంధ్యారాణి,మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ తో కలిసి లబ్దిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ఏ ఒక్క లబ్ధిదారుడికి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని,దాని వల్ల బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని నష్టం జరిగిందని విమర్శించారు.రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందలేదని, రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు పేద ప్రజలు వినియోగించుకోలేకపోయరన్నారు.అందువల్ల వారు ఆర్థికంగా కూడా చాలా నష్టపోయారని మండిపడ్డారు.ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ సాయి కృష్ణ,మాజీ సర్పంచ్ గాలి మధు,మాజీ ఎంపీపీ కుర్రు వెంకటేష్,మాజీ వైస్ ఎంపీపీ ఒడిల రాజన్న,మాజీ సర్పంచ్ తోకల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 9 :**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత దుస్తులు ఉచిత బుక్స్ ఉచిత నోట్ బుక్స్‌హౌనాణ్యమైన మధ్యాహ్నం ప్రతి సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు వివిధ జాతీయ పండుగలలో ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. యుపిఎస్ అప్పిరెడ్డిపల్లి హెడ్మాస్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివితే వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో గ్రామీణ ప్రాంతంలో చదివే విద్యార్థులకు మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందముహోమధుసూదన్ రావు మంగళ భాను ప్రకాష్ లక్ష్మణ్ శిరీష శశిరేఖ ప్రతాప్ నర్సింలు నరసింహ, అప్పిరెడ్డిపల్లె పాఠశాల ఉపాధ్యాయ బృందము మాధవి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం 10 జూన్ 2025 హైదరాబాద్ 

# భారత జట్టు ముమ్మర సాధన



## 5 టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటన

### జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా తొలి టెస్ట్

ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు ముమ్మరంగా సాధన చేస్తోంది. జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తో డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌కు తెరలేవనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో ఈ సిరీస్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. స్టార్ ఆటగాళ్లు లేకుండా శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు ఎలా ఆడుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇంగ్లండ్ గడ్డపై విజయం సాధించాలంటే.. భారత జట్టు ఏం చేయాలనే విషయాలను మాజీ క్రికెటర్లు సూచించారు. ఓ టీవీ చర్చా కార్యక్రమంలో పాల్గొన్న చతేశ్వర్ పుజారా, ఇర్ఫాన్ పఠాన్, ఆశిష్ నెహ్రా, మైకేల్ వాన్.. నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు విలువైన సలహాలు ఇచ్చారు. ఇంగ్లండ్ పరిస్థితులకు తగ్గట్లు ఆడాలని సూచించారు. స్టార్ ఆటగాళ్ల రిటైర్మెంట్‌తో భారత జట్టు సంధి దశను ఎదుర్కొంటుందని, జట్టులోని ప్రతీ ఆటగాడు విజయం కోసం కృషి చేయాలని చతేశ్వర్ పుజారా అన్నాడు. 'ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన భారత జట్టు అక్కడి పరిస్థితులకు త్వరగా అలవాటు పడాలి. అక్కడి కండిషన్స్‌కు తగ్గట్లు ఆడాలి. ఇంగ్లండ్ కండిషన్స్‌లో బ్యాటింగ్ చేయడం అంత సులువు కాదు. చాలా ఓపికగా ఆడాలి. ఒకరికొకరు అండగా నిలవడం చాలా ముఖ్యం. ప్రతీ ఆటగాడు ఎదురయ్యే సవాళ్లను గౌరవించి అధిగమించే ప్రయత్నం చేయాలి. ఈ పర్యటన ప్రతీ ఆటగాడికి కెరీర్‌లో ఎదగడానికి, విజయం సాధించడానికి ఒక గొప్ప అవకాశం'అని పుజారా చెప్పుకొచ్చాడు. భారత మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.'నాకు ఇంగ్లండ్ పర్యటన ఎప్పుడూ సవాల్‌గానే అనిపించేది. చాలా సరదాగా కూడా అనిపించేది. అక్కడ పరిస్థితులను అందిపుచ్చుకోవడం చాలా కీలకం. భారత ఆటగాళ్లపై పూర్తి విశ్వాసం ఉంది. బౌలింగ్ విభాగంలో స్థిరత్వంతో పాటు అనుభవం ఉంది.'అని నెహ్రా పేర్కొన్నాడు. ఇంగ్లండ్ పర్యటన శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టుకు కఠిన సవాలేనని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. 'ఇంగ్లీష్ కండిషన్స్ ఆటగాడి నైపుణ్యానికి పరీక్షగా నిలుస్తాయి. స్వింగ్, సీమ్ కండిషన్స్ భారత ఆటగాళ్లకు సవాల్‌గా ఉంటాయి. కండిషన్స్‌కు తగ్గట్లు ఆడితే ఇంగ్లండ్‌ను ఓడించి అందర్నీ ఆశ్చర్యపరచవచ్చు.'అని ఇర్ఫాన్ పఠాన్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైఖేల్ వాన్ మాట్లాడుతూ.. శుభ్‌మన్ గిల్‌ను కెప్టెన్‌గా ప్రకటించడం సాహసోపేత నిర్ణయమన్నాడు. 'భారత టెస్ట్ క్రికెట్‌లో ఓ శకం ముగిసింది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో మరో శకం మొదలవ్వనుంది. ఇంగ్లండ్ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్‌కు కెప్టెన్‌గా బాధ్యతలు అప్పజెప్పారు. రోహిత్, కోహ్లీ వంటి గొప్ప ఆటగాళ్ల రిటైర్మెంట్ తర్వాత యువ ప్లేయర్‌ను సారథిగా ఎంపిక చేయడం సాహసోపేత నిర్ణయం. ఈ పర్యటనలో శుభ్‌మన్ గిల్ నిరూపించుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ముఖ్యంగా అతను విదేశీ గడ్డపై పరుగులు చేయాల్సిన అవసరం ఉంది. అతనికి ఈ తపన ఉంది. ఈ జట్టుకు రిషభ్ పంత్ రూపంలో వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అతను తనదైన ముద్రవేయడానికి ఉత్సాహంగా ఉన్నాడు. ఈ ఇంగ్లండ్ పర్యటన భారత టెస్ట్ క్రికెట్‌లో తదుపరి తరానికి గొప్ప నాంది కావచ్చు. యువ ఆటగాళ్లు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.'అని మైకేల్ వాన్ చెప్పుకొచ్చాడు.

## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్..?

### సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం




ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్ ఆ జట్టును వీడనున్నాడా? చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్లనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా జోరుగా ప్రచారం జరుగుతోంది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా సంజూ శాంసన్ షేర్ చేసిన పోస్ట్ ఈ వాదనకు బలం చేకూరుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్ ముగియడంతో సతీమణి చారులత రమేష్‌తో కలిసి సంజూ విదేశాల్లో పర్యటిస్తున్నాడు. అయితే తన భార్య చారులతతో కలిసి రోడ్డు దాటుతున్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న సంజూశాంసన్.. ఈ పోస్ట్‌కు 'వెళ్లాల్సిన సమయం వచ్చింది'అనే క్యాప్షన్ ఇచ్చాడు. ఈ ఫొటోలో సంజూ శాంసన్ పసుపు(ఎల్లో) లైన్ ధాటుతున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులోకి వెళ్తున్నాని సంజూ శాంసన్ హింట్ ఇచ్చాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు మేనేజ్‌మెంట్‌తో సంజూ శాంసన్‌కు విభేదాలు తలెత్తాయనే వార్తలు వచ్చాయి. ఈ వార్తలను ద్రవిడ్ ఖండించనప్పటికీ.. టీమ్ కీలక సమావేశాలకు సంజూ శాంసన్ దూరంగా ఉన్న ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ క్రమంలోనే సంజూ తాజా పోస్ట్‌పై అభిమానులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చెన్నై సూపర్ కింగ్స్‌లోకి సంజూ శాంసన్ వచ్చేందుకు సమయం ఆసన్నమైందని కామెంట్ చేస్తున్నారు. ఐపీఎల్ 2026లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ధోనీ ఆడటంపై సందేహం నెలకొంది. రిటైర్మెంట్‌పై ఎలాంటి ప్రకటన చేయని ధోనీ త్వరలోనే తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని చెప్పాడు. చెన్నై సూపర్ కింగ్స్ ధోనీకి బ్యాకప్‌గా ఉర్విల్ పటేల్ అనే యువ వికెట్ కీపర్‌ను తీసుకుంది. కానీ సంజూ శాంసన్‌ను వస్తానంటే ధోనీకి సరైన రిప్లేస్‌మెంట్ అతడేనని సీఎస్‌కే మేనేజ్‌మెంట్ భావిస్తుందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సంజూ సీఎస్‌కేలోకి రావాలని కోరుకుంటున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో గాయం కారణంగా సంజూ శాంసన్ 9 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 35.62 సగటు, 140.39 స్ట్రైక్‌రేట్‌తో 285 పరుగులు చేసాడు. ఇందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. రాజస్థాన్ రాయల్స్ తరఫున 4000 పరుగులు చేసిన తొలి ఆటగాడిగా సంజూ రికార్డ్ సాధించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 41 పరుగులు చేసి ఈ ఫీట్ సాధించాడు. గాయం కారణంగా ఇంపాక్ట్ ప్లేయర్‌గా బ్యాటింగ్ మాత్రమే చేసిన సంజూ శాంసన్.. కొన్ని మ్యాచ్‌ల్లోనే జట్టును నడిపించాడు. ఎక్కువ మ్యాచ్‌ల్లో రియాన్ పరాగ్ రాజస్థాన్ రాయల్స్‌కు సారథ్యం వహించాడు.

## బెంగళూరు తొక్కిసలాటపై కేసు నమోదు

### హైకోర్టును ఆశ్రయించిన ఆర్సీబీ

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటన క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ఘటనతో ఆర్సీబీపై ఎఫ్?ఐఆర్? నమోదైంది. ఈ నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యం తమపై ఉన్న కేసును కొట్టివేయాలని సోమవారం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్టైన్మెంట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే తమపైన నమోదైన ఎఫ్?ఐఆర్?ను సవాలు చేస్తూ వ్యతిరేకంగా న్యాయస్థానంలో పిటిషన్? దాఖలు చేసింది. తమపై తప్పుడు కేసులో ఇరికించారని ఆర్సీబీ, రాయల్? ఛాలెంజర్స్? స్పోర్ట్స్? లిమిటెడ్? తరఫు న్యాయవాది వాదించారు. పిటిషన్ ప్రకారం పరిమిత పాసులు మాత్రమే అందుబాటులో ఉన్నయని సోషల్? మీడియాలో స్పష్టంగా తెలియజేసినట్లు ఆర్‌సిఎస్‌ఎల్ వెల్లడించింది. ఉచిత పాస్?ల కోసం ముందస్తు రిజిస్ట్రేషన్? తప్పనిసరని పేర్కొంది. వాస్తవానికి స్టేడియం గేట్లు మధ్యాహ్నం 1.45 గంటలకు తెరవాల్సిన గేట్లు 3 గంటలకు తెరిచారు. అయితే భద్రతా బలగాలు ఉన్నప్పటికీ క్రౌడ్ ఎక్కువవ్వడం వల్ల పరిస్థితి కంట్రోల్ తప్పి తొక్కిసలాట జరిగిందని ఆరోపించింది. ఈవెంట్? నిర్వహణలో పోలీసులు తక్కువ మంది ఉండడం వల్ల ఈ ఘటన జరిగింది. జూన్? 9న (సోమవారం) మధ్యాహ్నం హైకోర్టులో ఈ కేసును విచారించే అవకాశం ఉంది. బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జూన్? 4న విజయోత్సవ సంబరాల్లో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, మరో 33 మంది గాయపడ్డారు. దీనిపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై కబ్బన్? పార్క్? పోలీసులు ఎఫ్?ఐఆర్? నమోదు చేశారు. అయితే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యాజమాన్యంపై, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్టైన్మెంట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ పలువురిపై కేసు నమోదైంది. ఈ మేరకు తమపై ఉన్న కేసును కొట్టికొట్టివేయాలని కోరుతూ ఆర్సీబీ



న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. మరోవైపు, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ సంఘం కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఇ.ఎస్. జైరాం తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం అధికారిక ప్రకటన విడుదల చేశారు.

## లార్డ్స్‌లో ఆసీస్‌కు ఘోర అవమానం..



ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 ఫైనల్స్‌కు ముందు అనూహ్యంగా ఓ వివాదం చెలరేగింది. ఫైనల్ మ్యాచ్‌కు వేదికైన చారిత్రాత్మక లార్డ్స్ మైదానంలో శిక్షణ తీసుకునేందుకు ఫైనలిస్ట్ ఆస్ట్రేలియా జట్టుకు శనివారం అనుమతి నిరాకరించడం, అదే సమయంలో భారత జట్టు అక్కడ ప్రాక్టీస్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన క్రికెట్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023-25 సైకిల్‌లో భాగంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఈ టైటిల్ పోరు జూన్ 11 నుంచి లార్డ్స్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ కీలక మ్యాచ్ కోసం సిద్ధమయ్యేందుకు ఆస్ట్రేలియా జట్టు శనివారం, జూన్ 8న లార్డ్స్‌లో శిక్షణా సెషన్‌ను ప్లాన్ చేసుకుంది. అయితే, మైదానం అందుబాటులో లేదని, వారికి అనుమతి నిరాకరించినట్లు ఆస్ట్రేలియా మీడియా "ఫాక్స్ క్రికెట్" కథనాన్ని ప్రచురించింది. అదే సమయంలో, ఇంగ్లండ్‌తో జరగబోయే ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం అక్కడికి చేరుకున్న భారత జట్టు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేస్తూ కనిపించడం వివాదానికి ఆజ్యం పోసింది. వాస్తవానికి, డబ్ల్యూటీసీ ఫైనల్‌లో భారత్ భాగం కాదు. ఇంగ్లండ్‌తో భారత్ ఆడబోయే సిరీస్‌లోని మూడో టెస్టు జులై 10న లార్డ్స్‌లో జరగాల్సి ఉంది. ఫైనల్ ఆడనున్న జట్టును కాదని, సంబంధం లేని జట్టుకు ప్రాధాన్యత ఇవ్వడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంతో ఆస్ట్రేలియా ఆటగాళ్లు శిక్షణ కోసం లండన్‌లోని బెక్స్‌హామ్‌కు మూడు గంటల పాటు ప్రయాణించాల్సి వచ్చింది. ఇది ఆసీస్ శిబిరంలో తీవ్ర అసంతృప్తికి కారణమైనట్లు తెలుస్తోంది. ఫైనల్ ఆడనున్న తమ జట్టును కాదని, భారత జట్టుకు ఎలా అనుమతిస్తారని ఆస్ట్రేలియా మీడియా, మాజీ క్రీడాకారులు ప్రశ్నిస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) ప్రభావానికి ఇది నిదర్శనమని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఈ విషయాన్ని పెద్దదిగా చేయలేదు. గతంలో యాషెస్ సిరీస్ సందర్భంగా లార్డ్స్‌లో తమకు ఎదురైన చేదు అనుభవాలతో పోలిస్తే ఈసారి అంతా ప్రశాంతంగా ఉంటుందని ఆశిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు ఆస్ట్రేలియా జట్టుకు లార్డ్స్‌లో ప్రాక్టీస్ చేసేందుకు అనుమతి లభించినప్పటికీ, ఒక రోజు ముందు జరిగిన ఈ సంఘటన మాత్రం వివాదాన్ని చల్లార్చలేకపోయింది. ఈ వ్యవహారంపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ లేదా ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డ్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. మొత్తంమీద, ప్రపంచ క్రికెట్‌లో అత్యంత ముఖ్యమైన మ్యాచ్‌కు ముందు ఇలాంటి వివాదం చోటుచేసుకోవడం క్రీడా స్ఫూర్తికే విఘాతమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మాది ఇప్పుడు పూర్తిగా భిన్నమైన జట్టు

### ఆసీస్ బౌలింగ్‌ను ఎదుర్కొనడం సవాలుగా ఉన్నా

### దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్



దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ ఐడెన్ మార్క్రామ్, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాతో తలపడేందుకు ముందు, గతంలో జట్టు ఎదుర్కొన్న వైఫల్యాల వల్ల ఎలాంటి మానసిక భారం దక్షిణాఫ్రికా జట్టుపై ఉండదని స్పష్టంగా వెల్లడించాడు. గత సంవత్సరం బార్బడోస్‌లో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా జట్టు భారత జట్టితో తలపడినప్పుడు గెలవడానికి కేవలం 30 పరుగులు అవసరం, 30 బంతులు మిగిలి ఉండగా, ఆరు వికెట్లు చేతిలో ఉన్నా అద్భుతమైన స్థాయిలో ఓడిపోయింది. ఆ ఓటమి చాలా మంది అభిమానుల హృదయాలను పిండేసింది. అయితే, అప్పటి జట్టు కంటే ఇప్పటి రెడ్-బాల్ జట్టు భిన్నమని, టెంబా బావుమా నేతృత్వంలోని ఈ జట్టులో తాను ఒక భాగమని, గత ఘటనలను తాము పాతిపెట్టామని మార్క్రామ్ ప్రకటించాడు. లార్డ్స్ వేదికగా విలేకరులతో మాట్లాడిన మార్క్రామ్, "ఈ జట్టు కొంచెం భిన్నంగా ఉంటుంది. మునుపటి సంఘటనల్లో భాగమైన మాలో కొద్దిమంది మాత్రమే మిగిలారు. మేము ఒకరితో ఒకరు చర్చించుకొని, ఆ అనుభవాలను పాతిపెట్టి, మంచి పాఠాలు నేర్చుకున్నాం. ఇప్పుడు మళ్లీ అలాంటి అవకాశాన్ని దక్కించుకోవడం ఎంతో ఉత్సాహాన్నిస్తుంది" అని అన్నారు. బుధవారం ప్రారంభమయ్యే ఫైనల్‌లో ఓపెనర్‌గా బలమైన ఆస్ట్రేలియా బౌలింగ్ లైనప్‌ను ఎదుర్కోవడం తనకు సవాలుగా మారుతుందని పేర్కొన్నాడు. దక్షిణాఫ్రికా పేస్ దాడికి నాయకత్వం వహిస్తున్న కగిసో రబాడాతో పాటు ఉన్న బలమైన బౌలింగ్ దళంపై మార్క్రామ్ విశ్వాసం వ్యక్తం చేశాడు. "బ్యాటింగ్ ప్రారంభించినప్పుడు జట్టుకు మంచి ఆరంభాన్ని ఇవ్వాలన్న బాధ్యత ఉంటుంది. అదే మమ్మల్ని ప్రేరేపిస్తుంది. ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కొనడం కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపించినా, బ్యాట్స్‌మన్‌గా అది మాకు ఎంతో ఉపయోగపడుతుంది" అని చెప్పారు. దక్షిణాఫ్రికా వరుసగా ఏడు టెస్టు విజయాలతో ఫైనల్‌కు అర్హత సాధించింది. చాలా వరకూ రెండు మ్యాచ్‌ల సిరీస్‌లే ఆడినందున, మొదటి మ్యాచ్ నుంచే విజయం కోసం ప్రయత్నించాల్సి వచ్చిందని మార్క్రామ్ తెలిపాడు. "ఇలాంటి సిరీస్‌ల్లో మీరు నెమ్మదిగా ఆరంభించలేరు. మొదటి రోజు నుంచే ముందంజ వేయాల్సిన అవసరం ఉంది" అని చెప్పారు. 45 టెస్టుల్లో అనుభవం కలిగి ఉన్న 30 ఏళ్ల మార్క్రామ్, లార్డ్స్ వేదికపై ఫైనల్ ఆడే అవకాశాన్ని ఎంతో ప్రత్యేకంగా భావిస్తున్నాడు. "ఇక్కడ టెస్ట్ మ్యాచ్ ఆడటం ఒక ప్రత్యేక అనుభూతి. పైగా అది ఫైనల్ కావడం మరింత విశిష్టతను ఇస్తుంది. లార్డ్స్ అనే మైదానం ఎంతో చరిత్ర కలిగిన స్థలం. ఇక్కడ ఎన్నో గొప్ప ఆటగాళ్లు ఆడారు. వారి లాంటి స్థలంలో ఆడే అవకాశం దక్కడం గర్వంగా అనిపిస్తుంది" అని అన్నారు. ఇలా దక్షిణాఫ్రికా జట్టు WTC ఫైనల్‌కు పూర్తి ఉత్సాహంతో, గత నెగెటివ్ అనుభవాలను పక్కనపెట్టి లార్డ్స్‌లో చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉంది.





# కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే: అవికా గోర్

యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటీవల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టేజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్దతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.

# నెట్టింట పాపులర్..మన సీత

హీరోయిన్ మృణాల్ ఠాకూర్ గురించి అందరికీ తెలిసిందే. తన అందం, అభినయంతో ఈ ముద్దుగుమ్మ.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను సంపాదించుకుంది. 2018లో 'లవ్ సోనియా' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగు పెట్టి.. ఆ తర్వాత 'తుఫాన్', 'ధమాక', 'జెర్సీ' సినిమాల్లో నటించింది. అదే సమయంలో దుల్కర్ సల్మాన్‌తో 'సీతారామం' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ- ఇచ్చి.. సీతాగా అందరి మనసులు దోచేసింది. తన వింటేజ్ లుక్, మెస్మరైజింగ్ యాక్టింగ్ తో తెలుగు ప్రేక్షకులను కట్టిపడేసింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన న్యూస్ ఒకటి వైరల్ అవుతుంది..సోషల్ మీడియాలో మోస్ట్ పాపులర్ యాక్ట్రెస్‌గా నిలిచింది మన సీత. నెట్టింట ఆమె కోసమే ఎక్కువగా మాట్లాడుకున్నారట. ఎందుకంటే ఆమెకు సంబంధించిన పిక్స్ ఎప్పడూ వైరల్ అవుతూనే ఉంటాయి. సినిమాలతో బిజీగా ఉన్నా.. నెట్టింట ఎప్పటికప్పడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తుంటుంది మృణాల్. హీట్ పుట్టించే ఫొటోలతో పాటు- స్పైసీ క్లిక్స్ ను పోస్ట్ చేస్తుంటుంది. ఆమె క్యాప్షన్ కూడా క్రేజీ ఉంటాయి. దీంతో అమ్మడు పోస్టులు ఎప్పడు ట్రెండింగ్ లోనే ఉంటాయి. మొత్తానికి ఆమె ఇప్పడు నెట్టింట మోస్ట్ పాపులర్ నటి అనే అరుదైన ఘనత సాధించింది.


# శాలినీ పాండే గ్లామర్ ఎటాక్.. ఈ లుక్ మాములుగా లేదు

టాలీవుడ్‌కు 'అర్జున్ రెడ్డి' సినిమాతో పరిచయమైన శాలినీ పాండే, మొదటి సినిమాతోనే యువతను ఆకట్టుకుంది. క్లాస్ అండ్ క్యూట్ గ్లామర్ తో అద్భుతంగా నటించిన ఆమె ఆ తర్వాత కొన్ని హిందీ సినిమాల్లో కూడా నటించింది. అయితే ఇటీవల గ్లామరస్ అవతారంలో షిఫ్ట్ అవుతూ, హీటెక్కించే ఫోటోషూట్లతో సోషల్ మీడియాలో దూసుకెళ్తోంది. తాజా ఫోటోషూట్‌లో శాలినీ వేసుకున్న వైట్ అవుట్‌ఫిట్ నెటిజన్లను షాక్‌కు గురిచేస్తోంది. తాజా ఫోటోలలో శాలినీ తెల్లటి తడిచిన డ్రెస్‌లో కెమెరాకు పోజులిస్తూ అదిరిపోయే లుక్‌ను ప్రదర్శించింది. వర్షంలో తడుస్తున్నట్టుగా, చెయ్యి జుట్టులో పెట్టుకొని, వశీకరణమైన చూపులతో దిగిన ఫోటోలు చూసిన వారంతా షాక్ అవుతున్నారు. ఇది నెమ్మదిగా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక సినిమాల విషయానికి వస్తే, శాలినీ పాండే బాలీవుడ్ లో 'జయేశ్‌భాయ్ జోర్దార్' సినిమాలో రణవీర్ సింగ్ సరసన నటించింది. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాకపోయినా, శాలినీ నటన ప్రశంసలు అందుకుంది. అందులోనూ ఆమె లుక్స్ కాస్త గ్లామర్ టచ్‌తో మారిపోవడం కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ప్రస్తుతం ఆమె హిందీలో ఓ స్పోర్ట్స్ డ్రామాలో నటిస్తోంది. ఆ ప్రాజెక్ట్‌కి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది.




# రాజమౌళి మూవీలో విలన్ పాత్ర

## సున్నితంగా తిరస్కరించిన విక్రమ్



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేక్షకులంతా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ లో రాజమౌళి- మహేశ్ ప్రాజెక్ట్ ఒకటి. భారీ స్థాయిలో రూపొందిస్తున్న ఈ మూవీలో అగ్ర తారలు ఇందులో భాగం కానున్నారు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఏంటంటే.. తమిళ స్టార్ హీరో విక్రమ్ న్ను ఈ చిత్రంలో కీలకపాత్ర కోసం ఎంపిక చేయగా ఆయన ఈ ఆఫర్‌ను సున్నితంగా రిజెక్ట్ చేశారట. అది విలన్ పాత్ర కావడంతో ఆయన నో చెప్పారని సమాచారం. విక్రమ్ విలన్ రోల్ చేయకూడదని నిర్ణయించుకోవడంతో ఈ అవకాశాన్ని రిజెక్ట్ చేశారని టాక్. దీంతో ఈ పాత్రలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించనున్నట్లు- తెలుస్తోంది. ప్రజంట్ ఈ వార్త వైరల్ గా మారింది. ఇక ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతున్నప్పటికీ. ఇంతవరకు ఈ మూవీలోని ఒక్క పాత్రకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడలేదు. కాగా.. ఇందులో ఆర్.మాధవన్ ఓ కీలక పాత్రలో నటించనున్నట్టు- కూడా ఇటీ-వల టాక్ వినిపించింది. త్వరలోనే ఆయన సెట్స్ లోకి అడుగు పెట్టనున్నట్లు- ప్రచారం. ప్రజంట్ మాధవన్ కూడా డిఫరెంట్ కం-టె-ంట్‌ను ఎంచుకుంటు మంచి మంచి సినిమాలు సిరీస్‌లో నటిస్తూ ఫామ్ లోనే ఉన్నారు. కానీ దీని గురించి కూడా ఎలాంటి అధికారిక ప్రకటన లేదు.

# మణిరత్నంతో సినిమా చేయాలని ఉంది: అమిర్ ఖాన్



తరచు వార్తలో నిలిచే బాలీవుడ్ స్టార్ హీరోలో అమిర్ ఖాన్ ఒకరు. హిందీ తో పాటు తెలుగు, తమిళం భాషలోనే కాకుండా దక్షిణాదిలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన. విభిన్న కథలు, విభిన్న పాత్రలతో ఆడియన్స్‌ని అలరిస్తూ ఉంటారు. ప్రస్తుతం 'సీతారే జమీన్ పర్ ' అనే చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రజంట్ ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా తాజాగా తమిళ దిగ్గజ దర్శకుడు మణిరత్నం గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అమిర్ ఖాన్ మాట్లాడుతూ.. 'సౌత్‌లో నాకు మణిరత్నం సినిమాలు అంటే చాలా ఇష్టం. ఆయన మంచి విజనరీ. ఎలాంటి సినిమాలను అయినా చాలా బ్యాలెన్స్ చేయగలరు.. చెన్నై వెళ్ళినప్పు డల్లా ఆయనను కలుస్తుంటాను. ఎన్నో సార్లు మేమిద్దరం కలిసి పని చేయాలని అనుకున్నాం కానీ ఏదో ఒక అడ్డంకి వచ్చేది. ఓ సారి మా ఇద్దరి కాంబోలో 'లజో' అనే మూవీ కూడా అనుకున్నాం. కానీ, అనుకోని కారణాలతో అది చేయలేకపోయాం. కానీ ఎన్నటికైనా మణిరత్నం గారితో మూవీ చేయాలని ఉంది. అది భవిష్యత్‌లో నెరవేరుతుందనే ఆశ నాకుంది. ' అంటూ అమిర్ ఖాన్ మణిరత్నం గురించి క్రేజీ కామెంట్స్ చేశాడు. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
9
మంగళవారం
10 జూన్ 2025

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన..



**నేటి సాక్షి - మేడిపెల్లి దుమాల అనీల్ జూన్ 9 :** హైదరాబాదులోని మినిస్టర్ కార్యాలయంలో ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు ఈరోజు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా వెళ్లి ఆయనకు పుష్పగుచ్చమిచ్చి సన్మానించారు అనంతరం బంగారు దీపక్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం శ్రీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు జనాభాలో అత్యధిక శాతం ఉన్న మాదిగ జాతిని అర్థం చేసుకొని అనాదికాలంగా ఎవరు గుర్తించని మాదిగ సామాజిక వర్గంలో ఉన్న సామాన్యులను నాటి ఏబిసిడి వర్గీకరణ కానివ్వండి నేటి నిర్ణయం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి మంత్రి పదవి ఇవ్వడం నిజంగా యావత్ తెలంగాణలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి సన్మానం జరిగినట్టుగానే భావిస్తున్నాం అని సీఎం రేవంత్ రెడ్డి ని కొని ఆడారు అనంతరం అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి మంత్రివర్గంలో చోటు వచ్చినందుకు ఊరూరా గ్రామ గ్రామాన ఇది మాదిగల విజయమని భావించి పటాకాలతో సంబరాలు జరపవలసిందిగా జాతినిదేశించి మాట్లాడారు మంత్రి పదవిని స్వీకరించిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు కుల మత భేదాలకు అతీతంగా ఇప్పటికే ఎన్నో సంక్షేమ పనులు చేస్తున్నారని అభివర్ణించారు

# రేషన్ డీలర్ల సమస్యలు తీరుతాయి కేఎల్ఆర్

## రేషన్ డీలర్ల సమస్యలపై స్పందన ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి,రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియజేశారు.ప్రస్తుతం మూడు నెలల రేషన్ అందజేయాలంటే మూడు సార్లు ఫింగర్ ప్రింట్ ఇవ్వాల్సి వస్తోందని, తూకం మిషన్ మరియు ఫింగర్ ప్రింట్ యంత్రాల మధ్య బ్లూటూత్ కనెక్షన్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల సన్నబియ్యం పంపిణీలో జాప్యం జరుగుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ, సాంకేతిక లోపాలను తొలగించి బ్లూటూత్ కనెక్షన్ వేగాన్ని మెరుగుపరిచేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రేషన్ డీలర్ల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన లక్ష్మారెడ్డికి డీలర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# యూనిఫామ్స్ పంపిణీ



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలంలోని ప్రాథమిక పాఠశాల నాగులపేట, ప్రాథమిక పాఠశాల పైడిపడుగు, ప్రాథమికోన్నత పాఠశాల గుంలపూర్, మోడల్ స్కూల్ కల్లూరు, ప్రాథమికోన్నత పాఠశాల కల్లూరు,ప్రాథమిక పాఠశాల మాదాపూర్, కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాల కల్లూరు, మొత్తం 8 పాఠశాలలకు ఐకేపీ కేంద్రం నందు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం,ప్రధానోపాధ్యయులు నరహరి,ప్రిన్సిపాల్ మోహన్, ఐకేపీ APM శంకర్,వి.ఓ లు సి.ఆర్.పి లు పి.గంగాధర్,సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# అమ్మ భగవాన్ కళ్యాణ మహోత్సవం



**నేటిసాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్ ) :**మాదాపూర్ గ్రామ శ్రీ సర్వ దేవ పరం కరుణ పరం జ్యోతి అమ్మా భగవాన్ అద్భుతాల మందిరంలో కళ్యాణం అంగరంగ వైభవంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. భగవాన్ కు కన్యాదానం చేశారు. తలపై జీలకర్ర బెల్లం పెట్టి వేద మంత్రోచ్చారణ లో అమ్మ భగవతి మెడలో భగవాన్ తాళి కట్టారు. తలంబ్రాలు పోసే ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మ భగవాన్లకు నక్షత్ర మంగళహారతి ఇచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయగా వారి పేరు మీద సంకల్పం తీసుకొని ప్రార్థన చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు దాతలు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. మాదాపూర్ అమ్మ భగవాన్ డివిజన్ ఇన్ చార్జీ సతీష్ రెడ్డి, టెంపుల్ ఇన్ చార్జీ తోట రామచంద్రారావు మంజు వాణిజీ , ఖాసిం పేట గ్రామ ధర్మ సంస్థాపక ప్రచార సేవక్ ఓరుగంటి సంపత్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధన్వాడ మండల కేంద్రంలో ముదిరాజుల ఆనందోత్సవ సంబరాలు





**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 9 :** నారాయణపేట జిల్లా లోని ధన్వాడ మండల కేంద్రంలో శ్రీ నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు గారి ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలో శ్రీ. వాకిటి శ్రీహరి ముదిరాజ్ గౌరవ మంత్రివర్యులు ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా ముదిరాజ్ కుల బంధువులందరూ ఆనందోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనం నుండి బస్టాండ్ వరకు డప్పులతో మరియు బాణాసంచల తో ఆనందోత్సవా ర్యాలీని చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ నాయకునికి మంత్రి పదవి ఇచ్చినందుకు గౌరవ ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ముదిరాజులను బిసి-డి నుండి బీసీఏకు రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ యువకులు నాయకులు పెద్దలు ఆనందోత్సవాన్ని పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో నీరటి రామ చంద్రయ్య ముదిరాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, నీరటి వెంకటయ్య ముదిరాజ్, నీరటి నారాయణ ముదిరాజ్, సంద చిన్న నరసింహులు ముదిరాజ్, నీరటి అశోక్ ముదిరాజ్, నీరటి శ్రీశైలం ముదిరాజ్, గువ్వలపల్లి వెంకట రాములు ముదిరాజ్, నీరటి శివకుమార్, సంద రాజు ముదిరాజ్. సంద బాలరాజు ముదిరాజ్, టప్ప రాజు ముదిరాజ్ రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం-ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

### యోగాతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులవుతారు - కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** మన పూర్వీకులు అందించిన పురాతనమైన యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి రామచంద్ర పుష్కరిణీ వరకు అవగాహన ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశం యొక్క పురాతనమైన యోగా ప్రతి ఒక్కరూ అలవరుచుకుని పాటిస్తే ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నెలరోజుల పాటు ఈ యోగాపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ నెల 21 వ తేదీ ఐదు లక్షల మందితో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ యోగా చేయడం వలన శారీరకంగా, మానసికంగా ఆరోగ్యకర జీవనం గడపవచ్చునని అన్నారు. నగరంలోని ప్రతి వార్డులో ప్రజలకు యోగా పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. కార్పొరేషన్ పరిధిలో యోగా పోటీలు కూడా నిర్వహించామని అన్నారు. యోగాలో అందరూ శిక్షణ పొంది ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. ఇప్పటి వరకు నగరపాలక సంస్థ పరిధిలో 75 వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని, ఈ సంఖ్య లక్షకు పైగా అవుతుందని అన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన పోటీల్లో సుమారు 500 మంది పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఏపీ అర్బన్ డెవలప్మెంట్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ వూక విజయకుమార్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, అనిత, నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసీపీ బాలాజి, మేనేజర్ హాసీమ్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట, నందిగామ గ్రామాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెస్ట్, నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపు దిద్దుకుం టున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను వీటి పట్ల అవగాహన కల్పించాలని, బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న దృష్ట్యా తరగతి గదులతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కన్నారావుపేట ప్రాథమిక పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా నందిగామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం నిర్వహణకు సక్రమంగా లేనందున పాఠశాలలోని ఒక గదిని ఏర్పాటు చేసి అందులోకి మార్చాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

**రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్**

భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కన్నారావుపేట, నందిగామ లలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో డీఈవో జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ అనురాధ,తహసిల్దార్ కృష్ణ, ఎంపిడిఓ నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు**
- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, సాగునీటి పారుదల, మెప్మా, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, తదితర శాఖలకు సంబంధించి 137 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం
10 జూన్ 2025


# సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

- **మెనూ ప్రకారం బాలింతలకు పౌష్టిక ఆహారం (డైట్) అందించాలి**
- **పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలి**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. వరంగల్ లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా సందర్శించి ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతో పాటు ల్యాబ్ లతో పాటు పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగు పరచాలని, సెప్టిక్ ట్యాంక్ వేగవంతంగా శుభ్రం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాలింత పళ్ళెంలో భోజనాన్ని గమనించిన కలెక్టర్ మెనూ పాటించక పోవడం పై వార్డు ఇంచార్జి స్టాఫ్ నర్స్, ఇంచార్జి డైటీషియన్, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెమో జారీ చేయాలని ఆర్ ఎం ఓ ను ఆదేశించారు. అన్నపూర్ణ భోజనం క్యాంటీన్ ను ఆసుపత్రి బయటకు మార్చాలని ఆస్పత్రి ఇరు వైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆర్ ఎం ఓ లు డాక్టర్ మురళి, డాక్టర్ రమేష్, ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ స్వరూప, డాక్టర్ సృజన, కుమార్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం

- **జూన్ పదిహేను వరకు జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్**
- **జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమిష్టి కృషి, సమన్వయంతో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన సాధ్య పడుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 9 నుండి 15వరకు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంపై సోమవారం రోజున కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి అధ్యక్షతన నిర్వహించగా హాజరైన కలెక్టర్ ప్రావిణ్య గోడ పత్రికను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ టీమ్ నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ, స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పని చేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు, కాగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ గార్డెన్ లో ర్యాలీ, అనంతరం లేబర్ అడ్డా వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ ఆఫ్ లేబర్ ఏఎస్ వినిత,ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కజాంపురం దామోదర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఏహెచ్టియూ ఎస్ఐ పీ ఫిలిప్ రాజ్, పిసి రాము, ఎఫ్ఎంఎం ఎస్ఎస్ఎస్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, సోషల్ వర్కర్స్ ఎం శ్రీనివాసులు, జి సునిత, ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్, షేర్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ టి శిరీష, ప్రతినిధులు బి జమున, జ్ఞానేశ్వరి, చామంతి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో రైతుల సమస్యలు తీరుతాయి

- **డిప్యూటీ తాసిల్దార్ నవత**
- **భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం-సుభాన్ పూర్‌లో రెవెన్యూ సదస్సు**




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సుభాన్ పూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ చట్టం 2025 పై అవగాహన కల్పించే రెవెన్యూ సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసిల్దార్ నవత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,రైతుల భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో భూభారతి చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల్లోని తప్పులు,భూ విస్తీర్ణాల్లో అనుమతిలేని మార్పులు,ఇతర భూ సమస్యలు సులభంగా పరిష్కరించబడతాయని పేర్కొన్నారు. కిచ్చన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,ఈ సదస్సులు ద్వారా రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అధికారులు స్పందిస్తున్నారని తెలిపారు. భూమి యజమానులు వీటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోచారం హనుమంతు రెడ్డి,ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంచంపల్లి మల్లేష్,పోచారం తిరుపతిరెడ్డి, బూతు అధ్యక్షులు పరిగి రాఘవేందర్ రెడ్డి, మహమ్మద్ రఫీ, వాటకారి సుజాత, కసబ్ రేణుక భాయ్, వాటకారి శివ తదితరులు పాల్గొన్నారు. అధికారులుగా ఆర్.ఐ స్వర్ణకుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# మహేశ్వరం సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం

- **మహేశ్వరం సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన శ్రీరాములు యాదవ్**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని,అలాగే అనుమతులు లేకుండా నడుపుతున్న మదర్సాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తుండటం,నిబంధనలు లేకుండా నోట్ బుక్స్ మరియు యూనిఫామ్‌లను తల్లిదండ్రులకు అమ్మడం వంటి వ్యవహారాలపై కూడా కలెక్టర్ స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,బడంగ్ పేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మా రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి,జక్కిడి మధుసూదన్ రెడ్డి,ఎల్చల భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్,సురేందర్ రెడ్డి,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి




**నేటి సాక్షి,వేమనపల్లి :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మండల ప్రత్యేక అధికారి వి.శ్రీనివాస్ పరిశీలించారు. కల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను ఎంపిడిఓ కుమారస్వామి తో కలిసి పరిశీలించారు. అనంతరం వేమనపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను త్వరగా పూర్తిచేయాలని నిర్మాణం జరుగుతున్న క్రమంలో డబ్బులు అందుతాయని సూచించారు. అటుపిమ్మట కేతనపల్లి గ్రామంలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు. రెవిన్యూ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటి సాయి కృష్ణ ఇతర రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి పర్యటన



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని మన్సాన్ పల్లి మరియు రామచంద్రగూడ గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించడానికి మరియు స్థానిక రైతులతో సంభాషించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, పార్లమెంట్ కో- కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్ తదితరులు పాల్గొన్నారు.


## నిట్ వరంగల్ ఓపెన్ హౌస్ నిర్వహణ



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** అభ్యర్థులు, తల్లిదండ్రులతో ప్రత్యక్ష పరస్పర చర్య నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్, రాబోయే విద్యా ప్రవేశాల సందర్భంగా, అభ్యర్థులు మరియు వారి తల్లిదండ్రుల తో ప్రత్యక్షంగా సంప్రదించేందుకు ఓపెన్ హౌస్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రవేశ ప్రక్రియ, విద్యా కోర్సులు, మరియు నిట్ వరంగల్ లోని విద్యార్థుల జీవన శైలి వంటి అంశాలపై స్పష్టత కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. నిట్ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి సభను ఉద్దేశించి మాట్లాడారు. సంస్థ చరిత్ర, విద్యా ప్రావీణ్యం, పరిశోధనా కార్యక్రమాలు, ఆధునిక వసతులు మరియు విద్యార్థి కేంద్రిత దృష్టికోణం గురించి సమగ్రమైన అవగాహనను కల్పించారు. నిట్ వరంగల్ అందించే మార్పు తేవగలిగే విద్యా అనుభవాన్ని ప్రస్తావిస్తూ, అభ్యర్థులు తమ ఎంపికలను జాగ్రత్తగా చేసుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ ఏ. సరత్ బాబు, డీన్ (అకాడెమిక్), జోసా కౌన్సెలింగ్ ప్రక్రియ గురించి విశదీకరిస్తూ, నిబంధనలు, ప్రక్రియలు, మరియు అభ్యర్థులు తీసుకోవలసిన ముఖ్యమైన అంశాలపై చక్కని అవగాహనను కల్పించారు. ఈ కార్య క్రమానికి ప్రొఫెసర్ ఎన్.వి. ఉమా మహేష్, ఛైర్ పర్సన్ (అడ్మిషన్లు), హాజరై, అభ్యర్థులు మరియు తల్లిదండ్రుల వ్యక్తిగత సందేహాలకు సమాధానాలు అందించారు. ప్రోగ్రాములు, విభాగాలు మరియు అర్హతలపై వివరించారు. ప్రొఫెసర్ ఎస్. రవి చంద్ర, అసోసియేట్ డీన్ (అడ్మిషన్లు), ఈ ఓపెన్ హౌస్‌కు సందర్భాన్ని సెట్ చేస్తూ, ఇది ఒక ఆత్మీయ వేదికగా ఉండాలని, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సందేహాలకు సమాధానాలు ఇచ్చే అవకాశం కల్పించడమే ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 200 మంది ప్రత్యక్షంగా పాల్గొన్నారు, అలాగే అనేకమంది లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పాల్గొన్నారు. కార్యక్రమం లో సుమారు 2 గంటల పాటు ప్రశ్నలు-సమాధానాల సెషన్ నిర్వహించబడింది, ఇందులో వచ్చిన సందేహా లన్నింటికీ సమగ్రమైన సమాధానాలు అందించబడ్డాయి.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
11
మంగళవారం
10 జూన్ 2025

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం






- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) , సి.ఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు

మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ,

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలు పూర్తి చేయాలని ఈ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపులలో చేర్పించాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.

**సీ.ఎస్ కె.రామ కృష్ణా రావు మాట్లాడుతూ..**

ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు. 100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని సీ.ఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏ.ఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్ రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీ.ఎస్ ఆదేశించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీ.ఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు. నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా విద్యాశాఖ అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి సొంతింటికల

### ఇందిరమ్మ కమిటీ ఇంచార్జ్ & కోఆర్డినేటర్ ధారవ స్వామి నాయక్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని 12వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటి నిర్మాణం కి ఐదు లక్షల రుణం ఆర్థిక సహాయాన్ని చేపట్టిన పథకాన్ని అమలు చేస్తూ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తో పాటు కంటెస్టెంట్ కార్పొరేటర్ మరియు ఇందిరమ్మ కమిటీ ఇన్చార్జ్ కోఆర్డినేటర్ ధరావస్వామి నాయక్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ నక్కల మమత బాలకృష్ణ గౌడ్ మరియు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఉరి వేసుకుని మహిళ మృతి



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 9 :** వివాహిత మహిళ ఉరివేసుకుని చనిపోయిన సంఘటన సోమవారం మిర్యాల మండలం యాద్గర్ పల్లి లో జరిగింది వివరాల్లోకి వెళితే రాజీవ్ నగర్ జంకుతండా వెంకటాద్రిపాలెం కు చెందిన బుడిగపాక శోభ కూతురు దివ్య గత నాలుగు సంవత్సరాల క్రితం యాదగిరి పల్లి గ్రామానికి చెందిన వడ్డెర కులస్తుడైన బొంత వెంకటేష్ ను ప్రేమ వివాహం చేసుకోగా వారికి ఒక పాప బాబు సంతానం గత రెండు సంవత్సరాల నుండి వెంకటేష్ వేరే మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకొనగా ప్రశ్నించినందుకు నువ్వు కట్నం తేలేదు తక్కువ కులస్తురాలు అని లేనిపోని మాటలు తిడుతూ ఇబ్బందులు పెట్టుచుండగా మనస్థాపం చెంది సోమవారం ఉదయం 8:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేనిది చూసి దివ్య చీరతో ఉరి వేసుకొని చనిపోయినద ని మృతురాలి తల్లి అయిన శోభ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు

## గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఆర్ట్స్ గ్రూపులో ఖాళీలు




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 9 :** మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం హెచ్ఈసి సిఈసి గ్రూపులో నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు, పదవ తరగతి పాస్ అయ్యి అర్హత కలిగిన ఎస్ టి కేటగిరి విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో 16వ తేదీ లోపు నేరుగా ప్రిన్సిపాల్ ను లేదా వైస్ ప్రిన్సిపాల్ రాజరత్నం ను కలిసి ప్రవేశాలు పొందవచ్చని ప్రిన్సిపల్ జాను నాయక్ తెలిపారు

## కోటపల్లి మండలంలో నూతన బీజేపీ కమిటీ ఎన్నిక



**నేటి సాక్షి, కోటపల్లి:** కోటపల్లి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీ ని పెద్దపల్లి పురుషోత్తం, చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా పెద్దింటి స్వప్న పున్నం చందు ఎన్నిక అయ్యారు. ప్రధాన. కార్యదర్శిగా కందుల వెంకటేష్ నీ ఎన్నుకొన్నారు. అనంతరం దుర్గం అశోక్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రధాన సమస్యలు రోడ్లు , పోడు భూముల సమస్యలపై బీ జె పీ పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి రామయ్య, కాశెట్టి నాగేశ్వరావు, పెద్దింటీ పున్నం చందు కందుల వెంకటేష్, శేగం చంద్రయ్య, సుందిళ్ళ సాయి, అద్దూరి నవీన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ను బాధితుడికి అప్పగించిన..



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** డి. రవీందర్ రెడ్డి అడ్వకేట్స్ కాలనీ, హనుమకొండ వ్యక్తి సోమవారం రోజున పని నిమిత్తం అడ్వకేట్స్ కాలనీ నుండి సుబేదారికి వచ్చే క్రమంలో మార్గ మధ్యంలో తన సెల్ ఫోన్ను జేబులో నుండి జార విడిచినాడు. తను ఎంత వెతికిన కనిపించకపోగ వెంటనే డయల్ 100 కి కాల్ చేయగా సుబేదారి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ డి. అఖిల్ మరియు మహిళా హెడ్ కానిస్టేబుల్ అరుణ లు వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలోనే పోగొట్టుకున్న సెల్ ఫోన్ అతనికి అప్పగించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇల్లు

### ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల సొంత ఇంటి కల సాకారం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేద్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం 13 డివిజన్ల పరిధిలోని 1, 2, 3, 43, 44, 45, 46, 55, 56, 64,65,66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 750 మందికి మంజూరు పత్రాలను మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. తొలుత ఎమ్మెల్యే నాగరాజును కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, మేయర్ గుండు సుధారాణి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-**

అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇల్లును ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500కోట్లతో 4లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజక వర్గంలో 175 కోట్లతో 3వేల 500 ఇల్లు నిర్మించ బోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5 లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండు సార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజక వర్గంలో మొత్తం 20 వేల దరఖాస్తులు వస్తే 8 వేల మందిని అర్హులుగా గుర్తించారాని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్య పడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరైనా డబ్బులు ఇస్తునట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రజా పాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధంగా ఇసుక పాలసీ తీసుకుని వచ్చి ప్రభుత్వమే ఇసుక తీసుకోవచ్చి కేవలం రవాణా ఖర్చుతో లబ్ధి దారులకు ఇసుక అందించే విధంగా కృషి చేస్తుంది అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేస్తే త్వరితగతిన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద వాళ్ళకి ఇవ్వాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని పేర్కొన్నారు. వారి ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని దీని గురించి ప్రత్యేకంగా మన ఇన్చార్జి మినిస్టర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మన అన్న నాగరాజు అన్న, కమిటీలో కూర్చొని ఎవరైతే నిజమైన పేదలకు ఇల్లు రావాలనే ఉద్దేశంతో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. సర్వేలో ఎవరైతే అర్హులైన వాళ్ళు ఉన్నారో వాళ్ళందరికి ఇందిరమ్మ ఇల్లు రావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన పేద వాళ్ళందరూ ఎంతమంది కట్టుకుంటారో అంత మందికి దశల వారీగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తూ ప్రతి పేద వాళ్ళు తినేటటువంటి ఒక మంచి అవకాశాన్ని ముఖ్యమంత్రి కల్పించారని పేర్కొన్నారు. రాజీవ్ వికాసం పథకం ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల అందించే ప్రక్రియ సాగుతోందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ఎంతోమంది లబ్ధిదారులు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఎవరైతే ఇప్పుడు ఇల్లు రాని వాళ్ళు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. లబ్ధిదారులు ఎంత త్వరగా ఇల్లు ప్రారంభించుకొని పూర్తి చేసుకుంటే అంతగా బిల్లులు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరికి ఆన్లైన్ లోనే పేమెంట్ అవుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందుకున్న ఆయా డివిజన్లకు చెందిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. మంజూరు పత్రాలను అందుకున్న పలువురు లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, డిఈ సిద్దార్థ నాయక్, ఇతర అధికారులు, కార్పొరేటర్లు, లబ్ధిదారులు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ లో జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 ప్రారంభం





**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బ్యాట్) కి అనుబంధంగా ఉన్న వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (డబ్ల్యుడిబిఎ) 2025 జూన్ 9 నుండి 11 వరకు మూడు రోజుల పాటు "బాలురు, బాలికలు, పురుషులు మరియు మహిళల కోసం వరంగల్ జిల్లా బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025" ను కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) క్యాంపస్ లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించ బడునని వైస్ ప్రెసిడెంట్ బ్యాట్, డబ్ల్యుడిబిఎ జనరల్ సెక్రటరీ మరియు కిట్స్ వరంగల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పింగిలి. రమేష్ రెడ్డి ప్రకటించారు. సోమవారం దీనిని ముఖ్య అతిథి, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ బ్యాడ్మింటన్ ఒక డైనమిక్ ఆరోగ్య కరమైన క్రీడ అన్నారు. ఇది కొన్ని నొప్పిలేని నియమాలతో కూడిన అత్యంత ప్రేరణాత్మక మరియు ఉత్సాహ భరితమైన ఆట బ్యాడ్మింటన్ ఆట గుండె కండరాలను బలపరుస్తుంది. రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది మరియు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది య-ువతలో గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆటలలో పాల్గొనడం చాలా ముఖ్యం కానీ ఓడిపోవడం లేదా గెలవడం ముఖ్యం కాదు. ఆటలు మరియు క్రీడలు వ్యూహాత్మకంగా కలిసి ఉంటాయి. విద్యార్థులు తమ చదువు సమయంలో గణనీయంగా ప్రయోజనం పొందుతారు. అవి దృష్టి, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు జట్టు కృషిని మెరుగు పరచడం ద్వారా అభ్యాసం, గెలిచే సామర్థ్యాలు, నైపుణ్యాలను మరియు విద్యా పనితీరును మెరుగు పరుస్తాయి. ఆటలు మరియు క్రీడలు వినోదాన్ని అందిస్తాయి, ఒత్తిడిని నిర్మూలిస్తాయి మరియు కొత్త భావనలను నేర్చుకోవడానికి మరియు అన్వేషించడానికి ఆకర్షణీయమైన మార్గాన్ని అందిస్తాయి, చివరికి చక్కటి విద్యకు దోహద పడతాయని సగర్వంగా తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ బిఎటి, డబ్ల్యుడిబిఎ జనరల్ సెక్రటరీ అండ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కిట్స్ వరంగల్ ప్రొఫెసర్ పి. రమేష్ రెడ్డి మాట్లాడుతూ సైప్రస్ జూనియర్ ఇంటర్నేషనల్ టోర్నమెంట్-2025 లో శౌర్య కిరణ్ రజత పతకం గెలుచుకున్నందుకు మరియు కీర్తి మంచాల ఆసియా జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌కు ఎంపికయ్యారని, ఈ మూడు రోజులలో 26 రకాల ఆటలు, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ టోర్నమెంట్‌లో విజేతలు తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో జరిగే రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారు. ఈ పోటీలు అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17 మరియు అండర్-19 బాలురు, బాలికలు, పురుషులు మరియు మహిళలు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 170 మంది క్రీడాకారులు టోర్నీలో చురుకుగా పాల్గొన్నారు అని సగర్వంగా తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్య క్రమంలో డబ్ల్యుడిబిఎ అధ్యక్షులు డాక్టర్ ఎస్ రమేష్ కుమార్ అధ్యక్ష వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ టోర్నమెంట్లలో పతకాలు సాధించడం ద్వారా పేరు మరియు కీర్తిని సంపాదించినందుకు వరంగల్ బ్యాడ్మింటన్ ఆటగాళ్లను ఆయన ప్రశంసించారు. ప్రస్తుత విద్యా వ్యవస్థకు ఆటలు మరియు క్రీడలు నేటి అవసరం మరియు ఇది ఆరోగ్య కరమైన సమాజాన్ని నిర్మించడానికి దారితీస్తోంది. ప్రతి క్రీడాకారునికి పోరాట పటిమ తప్పనిసరి అని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుడిబిఎ కోశాధికారి డి. నాగకిషన్, డబ్ల్యుడిబిఎ వైస్ ప్రెసిడెంట్, డా.ఎన్.మోహన్ రావు, కిట్స్ వరంగల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి, డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, జీ కిషోర్, భాస్కర్, కృష్ణవేణి, ఎం. శైలజ, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, 210 మంది క్రీడాకారులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది


## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :**కాంగ్రెస్ పార్టీ ఆదివారం ముగ్గురు కొత్త మంత్రులను కాబినెట్ లోకి తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుర్ర రవి తేజ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు, ఉపముఖ్యమంత్రి , స్పీకర్ సహా ముగ్గురు మంత్రులున్నారు, గత ప్రభుత్వం దళితులను మోసం చేసిందన్నారు. మరో మూడు మంత్రి పదవుల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి కూడా అవకాశం లభిస్తుందని వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావున , వారిని బలంగా ఎదుర్కొనేందుకు మంత్రి పదవి, కేకే మహేందర్ గారికి ఎమ్మెల్సీ పదవి ఇస్తే బాగుంటుందని నియోజకవర్గ కార్యకర్తలు కోరుతున్నారని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు వైయస్ ఆర్ హయాంలో ఇస్తే మళ్ళీ కాంగ్రెస్ వచ్చాకే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. రాష్ట్రంలో రాజన్న జిల్లాకే అత్యధిక ఇందిరమ్మ ఇళ్ళు శాంక్షన్ అవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆది శ్రీనన్న అత్యధిక సంఖ్యలో CMRF సీఎంఆర్ నిధులు తెస్తున్నారని తెలిపారు. దొడ్డు బియ్యం కొనుగోలు బదులు ప్రతి ఇంటికి నేడు సన్న బియ్యం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమ పథకాలను ప్రజలకి అందిస్తుందని, ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి విశాల్, కవ్వంపెల్లి నరేశ్, సన్నీ, సోఫియాన్, జీవాన్ను తదితరులు పాల్గొన్నారు.


# ఆర్యవైశ్యులకు నూతన స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని వినతి

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు రాము



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కేంద్రంలో గతంలో స్మశాన వాటిక సరిపోతలేదని హిందూ స్మశానవాటిక మరియు ఆర్యవైశ్య స్మశానవాటిక వెంటనే ఏర్పాటు చేయుట గురించి విజ్ఞప్తి,దహన సంస్కారాలకు అక్కడ పనిచేసేవారు 20 నుండి 25 వేల రూపాయల దాకా డిమాండ్ చేస్తుండంతో మధ్యతరగతివారు పేదవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆరవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బచ్చు రాము మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులము అందరం స్మశాన వాటిక కోసం అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశాము. వనపర్తి పట్టణం ఏర్పాటు అయి సుమారు 300 సంవత్సరములు అవుతుంది. కానీ వనపర్తిలో నేటివరకు హిందూ స్మశానవాటిక లేదు. దీనితో హిందువుల ఖనన సంస్కారాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత స్మశాన వాటికలో దహన సంస్కారాలకు ఉపయోగించే పనిముట్లు సరిగ్గా లేక ఇబ్బందులు ఎదురౌతున్నవి. కావున వీటిస్థానంలో విద్యుత్తు దహన యంత్రం ఏర్పాటు చెయ్యగలరని మనవి, ప్రస్తుతం పట్టణంలో జనాభాకు అనుగుణంగా ప్రభుత్వ స్థలం కేటాయించాలి. ప్రస్తుత స్మశాన వాటిక స్థలంలో ఖననం కొరకు త్రవ్వగా ఇదివరకే ఖననం చేసిన పుర్రెలు బయటపడుతున్నవి. అన్ని రాజకీయ పార్టీలు, గత ప్రజా ప్రతినిధులు వనపర్తి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ ఎవరైన మరణిస్తే 6 అడుగుల స్థలం లేక పట్టణ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడే పరిస్థితులు ఏర్పడినవి. ఇప్పుడున్న స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు ప్రజలకు లేవు. ప్రజలకు నీటి వసతి, మరుగు దొడ్లు, మహిళలు దుస్తులు మార్చుకొనుటకు కావలసిన సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వనపర్తి పట్టణంలో పరిసర ప్రాంతాలలో భూముల ధరలు విపరీతంగా పెరిగినందున ప్రయివేట్ స్థలాల్లో ఖనన సంస్కారాలు చేయనీయడంలేదు కావున వనపర్తి పట్టణ జనాభాను పరిగణలోకి తీసుకుని హిందూ స్మశాన వాటిక, అలాగే నూతనంగా ఆర్యవైశ్యులకు కూడా స్మశాన వాటిక ఏర్పాటు చేసి మౌలిక వసతులు ఏర్పాటు చేసి పట్టణ ప్రజల ఇబ్బందులను తొలగించగలరని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ ఆర్యవైశ్య పెద్దలు నగిశెట్టి, అశోక్, ఎల్ రమేష్, కొత్త శీను, ప్రభాకర్, యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేష్, డబ్బా శీను, వెంకటేశ్వర జిరాక్స్ ఓనర్ శ్రీనివాసులు, రాజు, తదితరులు పాల్గొన్నారు..

# స్పెల్లింగ్ బిలో ప్రతిభ కనబరిచిన కౌటిల్య విద్యార్థి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** విఓఎల్ కేస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి స్పెల్లింగ్ బి పోటిల్లో కౌటిల్య ద స్కూల్ విద్యార్థి ఈక్షిత్ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో ఈక్షిత్ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ ఈక్షిత్ జాతీయ స్థాయిలో గెలుపొందడం తమ పాఠశాలకు గర్వకారణంగా ఉందన్నారు. ఈక్షిత్ కు పాఠశాల యాజమాన్యం అశోక్ రెడ్డి, శాలిని, డైరెక్టర్ వర్మ, ఇంగ్లీష్ టీచర్ అంజని, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మరికల్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ కు సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 9 :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 11 ఏళ్ల సుపరిపాలన ను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలో మీ లక్ష్మీ బ్యాంకెట్ హాల్లో ఏర్పాటుచేసిన జిల్లా కార్యాశాలలో మరికల్ మండల అధ్యక్షుడు ఎం. వేణుగోపాల్ మరికల్ మండలానికి సంబంధించిన బూత్ కమిటీలను మండల కమిటీ ను శక్తి కేంద్ర ఇన్చార్జ్ మరియు శక్తి కేంద్ర ప్రముఖులను పూర్తిచేసిన నారాయణపేట జిల్లాలోని మొట్టమొదటి మండల అధ్యక్షుడుగా ఉన్నందున రాష్ట్ర అధికార ప్రతినిధి అజిలాపూర్ శ్రీనివాస్ గారి చేత సన్మానింపబడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజీ, రతంగ్ పాండు రెడ్డి గోవర్ధన్ గౌడ్ గారు జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి శ్రీహరికి ఘన సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 9:** తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా నియమితులైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహారి గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నారాయణపేట జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి , యువనేత, పీసీసీ సభ్యులు చిట్టెం అభిజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ,ఐ ఎఫ్ టు యు, (అనుబంధం ) ఆధ్వర్యంలో డిపిఓ నాగేంద్ర కి వినతిపత్రం అందజేసిన, ఐఎఫ్టియు, జిల్లా కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్ ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూగద్వాల జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 5 నుండి 6 నెలల వరకు గ్రామపంచాయతీ వర్కర్స్ జీతాలు రావడం లేదు అని అన్నారు. గ్రామాభివృద్ధిని కోరుకునే కార్మికులకు నెలనెలా వేతనాలు రాకపోవడం సిగ్గుచేటు అనిఅన్నారు. అంతేగాక ఎస్ టి ఓ లు పంపిణీ చేసిన చెక్కులకు డబ్బులు లేక వర్కర్స్ అకౌంట్లో డబ్బులు జమ కావడం లేదు అని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ 45 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉన్న లిస్టులో పేరు లేనందుకు జీతాలు ఇవ్వం అని సెక్రెటరీ చెప్తున్నారు తెలియజేశారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి గ్రామపంచాయతీ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో. పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, కార్యదర్శి హరీష్ , గంజిపేట కోళ్ల అంజి , మద్దిలేటి, మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ దరఖాస్తుల స్వీకరణ

## పసుపుల కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి

**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 9:** పేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పసుపులలోని మరికల్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుండి ఇంటర్ ఆంగ్ల మాధ్యమంలో ప్రారంభిస్తున్నట్లు ప్రత్యేకాధికారి శ్రీమతి పి. రాజలక్ష్మి తెలిపారు. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపులో 40 సీట్లు, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ కోర్సులో 40 సీట్ల చొప్పున ప్రవేశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలన్నారు అలాగే ఇంగ్లీషు, తెలుగు, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, రసాయనశాస్త్రం, అగ్రికల్చర్ క్రాప్ ప్రొడక్షన్ బోధించడానికి అతిథి అధ్యాపకుల నియామకం చేపడతామని అర్హత ఉన్నా మహిళ ఉపాధ్యాయులు పాఠశాలలో తమ దరఖాస్తులు ఒక వారం రోజుల్లోపు పాఠశాలలో సమర్పించగలరని పేర్కొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


## మూడు నెలలు రేషన్ మోడీ ప్రభుత్వం తోనే సాధ్యం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల పట్టణంలోని రాజవీధిలో పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో షాప్ నెంబర్ 2603032 రేషన్ దుకాణాన్ని సందర్శించి,ప్రజలకు రేషన్ రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు.రామాంజనేయులు. రేషన్ కార్డుల దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయాలని రేషన్ డీలర్లను కోరారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.పేదల సంక్షేమానికి నరేంద్ర మోడి గారు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కరోనా, వర్షాకాలం విపత్తుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధానిమంత్రి నరేంద్ర మోడి గారు దూర దృష్టితో పేదలకు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోందన్నారు. ప్రజలు రేషన్ కోసం పరేషాన్ కావద్దని పంపిణీ చేస్తున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,బిజెపి నాయకులు మోహన్ రెడ్డి,తదితరులు ఉన్నారు..

## రుద్ర గెలాక్సీ ని ప్రారంభించిన :ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని రాజీవ్ చౌక్ దగ్గర్లో విజయ బార్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర గెలాక్సీ నీ సోమవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత జనరేషన్ కు తగ్గట్టు రుద్ర గెలాక్సీలో గిఫ్ట్స్ ఉన్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ సురేందర్ రెడ్డి, గుండు నరేందర్ గౌడ్, ఉట్లపల్లి మాజీ సర్పంచ్, అడ్వకేట్ తక్కెలపల్లి శ్రీనివాస్, బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, రుద్ర గెలాక్సీ యజమాని పిన్నం వేణుగోపాల చారి, కుటుంబ సభ్యులు, పోలేపల్లి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మరికల్ కు పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి రాక



**నేటి సాక్షి,నారాయణపేట జూన్ 9 :** పేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి మంగళవారం నాడు మరికల్ మండల కేంద్రానికి వస్తున్నారని మరికల్ మండల ఎంపీడీవో కొండన్న ఒక ప్రకటనలు తెలిపారు.మధ్యాహ్నం 02:00 గంటలకు మరికల్ మండలం సూర్య చంద్ర ఫంక్షన్ హాల్ లో మరికల్ మండలానికి చెందిన లబ్ధిదారులకు లిఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు మరియు సీఎంర్ఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.కావున లబ్ధిదారులు, మండల అధికారులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అందరూ పాల్గొని పై తెలిపిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## విధుల నుంచి తొలగించాలి



**నేటిసాక్షి, నల్లగొండ :** ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ గురుకులల్లో అక్రమంగా, కనీసం విద్యార్హతలు లేకుండా హైదరాబాదులోని వివిఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా నియమించబడిన ల్యాబ్ అటెండర్లు మరియు అటెండర్లను తక్షణమే తొలగించాలని బీసీ గురుకుల ఆర్ సి ఓ పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి బీసీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మరియు బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి మాట్లాడుతూ, నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని బీసీ గురుకులాల్లో ల్యాబ్ అటెండర్ ఉద్యోగానికి ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూపు చదివి ఉండాల్సినప్పటికిని, కనీసం అర్హత లేకుండా పదో తరగతి చదవని వ్యక్తులకు కూడా ల్యాబ్ అటెండర్ గా మరియు అటెండర్లుగా హైదరాబాదులోని వివిఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా అక్రమంగా రిక్రూట్ చేశారని తక్షణమే వారిని తొలగించాలని కలెక్టర్ గారికి ఫిర్యాదు చేశారు. ఒకవైపు డిగ్రీలు చదివి నిరుద్యోగులు పట్టా సర్టిఫికెట్ తీసుకొని, రోడ్లమీద తిరుగుతుంటే క్వాలిఫికేషన్ లేని వాళ్ళని ఉద్యోగ అవకాశాలు కల్పించడం వల్ల, వచ్చిరాని చదువుల తోటి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ సెలెక్ట్ చేసినటువంటి ఏజెన్సీని పక్కనపెట్టి, హైదరాబాదులో ఉన్నటువంటి నల్గొండ జిల్లా కి సంబంధం లేనటువంటి వివిఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇవ్వడం పట్ల భారీ కుట్ర దాగుందని ఆరోపించారు. తక్షణమే అక్రమ ఏజెన్సీ ద్వారా వచ్చినటువంటి అర్హత లేని వారిని తక్షణమే తొలగించి, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కలెక్టర్ కి విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మార్గం సతీష్ కుమార్, గడగోజు విజయకుమార్, దీకొండ నవీన్, రాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి

- శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 89 మంది లబ్దదారులకు 29 లక్షల 33 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు.

**శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు....**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.నిన్నటి రోజున రుద్రంగి మండల కేంద్రంలో 25 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నేడూ 18 ఇడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, చందుర్తి మండల పరిధిలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ చేయాలని సూచించారు. దేశంలోనే ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో పేదవారి స్వంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజల ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.దేశంలో ఎక్కడి లేనివిధంగా పేద ప్రజలకు సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగిందన్నారు.

# సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఆశయం



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ నియోజకవర్గం మండలం:- కేటి దొడ్డి గ్రామం :-ఉమిత్యల, సోంపురం గ్రామాలలో కమిటీల ఎన్నిక సమావేశంకి ఘన స్వాగతం పలుకుతున్న నా జాతి ప్రజలు విద్యార్థులు యువకులు మహిళలు కేటి దొడ్డి మండల ఇన్చార్జి:- గువ్వలదిన్నె జంబయ్య, ఉమిత్యాల తిమ్మప్ప ఆధ్వర్యంలో ముఖ్యఅతిథి:- బుర్రి సతీష్ మాదిగ ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి (జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జ్) ఈ సమావేశాన్ని సమన్వయం చేసిన ఎమ్మార్పీఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ జోగులాంబ గద్వాల జిల్లా కోయించార్జి మీసాల గణేష్ మాదిగ సమావేశం ముఖ్య అతిథి బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ సామాజిక , ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఆశయం.సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.. ఇగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడదాం. భారతదేశంలో అంబేద్కర్ ఉన్నప్పటి నుండి ఇంకా మిగిలి ఉన్న సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తాం. ఎమ్మార్పీఎస్ జులై నెల 07వ తేదీన 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని, మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో దేశవ్యాప్తంగా పాలకులు పట్టించుకొని సమస్యలను గుర్తించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తుందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ తమదైన శైలిలో స్పష్టం చేయడం జరిగింది. మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగులు,వృద్ధులు, వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ పథకం, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు, మహిళ భద్రత కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్ల రేషన్ కార్డు ప్రజలకు 6 కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు. ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని , అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.. ఇక సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడతామని, స్వాతంత్రం వచ్చి 67 ఏళ్లు గడుస్తున్నా, ప్రజల సమస్యలు పేదల బాధలు ఎక్కడ అక్కడనే మిగిలిపోయి ఉన్నాయని, అందుకే అంబేద్కర్ గారు ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం, ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమిస్తామని అన్నారు కనుక వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగుతామని, మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణలో, ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడలేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు. ఈనేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం కమిటీ ఎన్నిక చేయడం జరిగింది కేటి దొడ్డి మండలం ఉమిత్యాల గ్రామం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ.... అధ్యక్షులు :- దేవరాజు మాదిగ, అధికార ప్రతినిధి :- గోవిందు మాదిగ, ఉపాధ్యక్షులు :- పాండు మాదిగ, కుర్మన్న మాదిగ,ప్రధాన కార్యదర్శి :- కృష్ణ మాదిగ,గురు మాదిగ, కార్యదర్శి :- రాజేష్ మాదిగ,జై చంద్ర మాదిగ, కార్యవర్గ సభ్యులు :- సురేష్ మాదిగ,ప్రకాష్ మాదిగ,కార్తీక్ మాదిగ,సురేష్ మాదిగ,అంజి మాదిగ,సింహాద్రి మాదిగ, అంజి మాదిగ సొంపురంఎం ఆర్ పి ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేవదాస్ ఉపాధ్యక్షులు జాంబన్న, భీమయ్య అధికార ప్రతినిధి నర్సింలు ప్రధాన కార్యదర్శి భీమయ్య ప్రచార కార్యదర్శి ఆంజనేయ, మహదేవ్ కార్యదర్శులు చిన్నతిమ్మప్పా, తిమ్మప్ప గౌరవ అధ్యక్షులు హన్మంతు కమిటీ సభ్యులు చెంచలయ్య, మారెప్ప, తిమ్మయ్య,బదేశాబ్.సామాజిక దండోరా ఉద్యమ

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం పై అవగాహన



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల రైల్వే స్టేషన్ నందు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (జూన్ 12) సందర్భంగా బాల మరియు కౌమార కార్మికుల రక్షణ మరియు పునరావాసంపై ఒక వారం ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ గారూ మాట్లాడుతూ 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రమాదకరమైన వృత్తులు మరియు పని పరిస్థితులలో నియమించకుండా నిరోధించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు కూడా సహకరించాలి, పిల్లల శ్రేయస్సును కాపాడటం కోసం బాల కార్మికులను నియమించకుండా ఉండాలి మరియు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలి, బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు.మరియు బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 లేదా 100 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఏఎస్ఐ సయ్యద్ అబ్దుల్లా, లేబర్ ఆఫీస్ సిబ్బంది మోహిన్ పాషా, చైల్డ్ లైన్ సిబ్బంది నవీన్ మరియు లక్ష్మి, ఆర్డీఎస్ ఎన్జీఓ సిబ్బంది ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధునికి దక్కిన ఫలితం



**నేటి సాక్షి,చెన్నూరు టౌన్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులను ఘనంగా సన్మానించిన యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్,సోమవారం ఉదయం చెన్నూరు శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సారథి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రివర్గంలో స్థానం లభించినందున పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ నియోజకవర్గంలోని అనేక సమస్యలను పరిష్కరిస్తూ విజయవంతంగా ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందున వారిని శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో యూత్ కాంగ్రెస్ చెన్నూర్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ ఆధ్వర్యంలో శాలువ గజమాలలతో ఘనంగా సన్మానించారు. మొహమ్మద్ ఇలియా జుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పదవులను, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కేసులకు భయ పడకుండా తెలంగాణ రాష్ట్ర గళాన్ని పార్లమెంట్ లో వినిపించి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధునికి ఇచ్చిన సరైన గౌరవమని ఇందుకు గానూ పార్టీ హై కమాండ్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లీడర్ ఆఫ్ అపోజిషన్ రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొరివి హరికృష్ణ యాదవ్,మీసాల అశోక్,గడ్డం శివసాయి గౌడ్,అభి, కరీంనగర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆమెర్ సోహెల్,చీర్ల శిశిందర్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
మంగళవారం
10 జూన్ 2025


# సాక్షిపై దాడి మీడియా గొంతునొక్కే ప్రయత్నమే

## ఎంపీ గురుమూర్తి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**తిరుపతి సాక్షి కార్యాలయంపై కూటమి నాయకుల దాడి చేసిన విషయాన్ని తెలుసుకున్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి హుటాహుటిన రేణిగుంట లోని సాక్షి యూనిట్ కార్యాలయానికి చేరుకున్నారు. సాక్షి సిబ్బందిని అడిగి దాడి జరిగిన తీరు గూర్చి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు. సాక్షిపై దాడి మీడియా గొంతు నొక్కే ప్రయత్నమని అన్నారు.అయిదు సంవత్సరాల తమ ప్రభుత్వ హయాంలో కూటమి పార్టీలకి మద్దతు తెలిపే మీడియా వేదికగా తమ నాయకుడు వైఎస్ జగన్మోహనరెడ్డిని వారి సతీమణి వైఎస్ భారతిని అనరాని మాటలు మాట్లాడినా ఇలా ఏ రోజు కూడా భౌతిక దాడులకు పాల్పడిన సందర్భాలు లేవని ఎంపీ అన్నారు. రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతి భద్రతలకు ఇదో ఉదాహరణగా అభివర్ణించారు.ఒక పత్రికలో వచ్చిన వార్తను ఊటంకిస్తూ విశ్లేషకుడు మాట్లాడిన మాటలను సాకుగా చూపుతూ, చర్చలో పాల్గొన్న ప్రముఖ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు క్షమాపణ తెలిపినా కూడా ఇలా సాక్షి సంస్థలపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని




సూచించారు. రెడ్ బుక్ రాజ్యాంగం ఇప్పుడు జర్నలిస్ట్ ల వరకు వచ్చిందని భవిష్యత్ లో ఎలాంటి పరిణామాలకి దారి తీస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని డైవర్షన్ పాలిటిక్స్ అన్ని రోజులు చెల్లవని కూటమి ప్రభుత్వానికి కూకటి వేళ్ళతో పెకలించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో నేడు వికసిత కృషి సంకల్ప్ అభియాన్' మరియు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులు నేల ఆరోగ్య నిర్వహణ పంట మార్పిడి, యూరియా సరైన వినియోగం వ్యవసాయంలో నీటి యాజమాన్యం వంటి కీలక అంశాలపై రైతులకు అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. జి. వేణుగోపాల్ మాట్లాడుతూ యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదని రైతులకు సూచించారు. నేల పరీక్షల ఆవశ్యకతను మరియు సమగ్ర పోషక యాజమాన్యం గురించి ఆయన వివరించారు. సహాయ అధ్యాపకులు డా. వి. రత్నాకర్ మాట్లాడుతూ సమగ్ర సస్యరక్షణ ఆవశ్యకతను తెలియజేశారు. రైతులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు తమ అనుభవాలను సమస్యలను శాస్త్రవేత్తలతో పంచుకున్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని, దీని ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులు తెలుసుకొని తమ దిగుబడులను పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# భూపాల్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి

## టియుడబ్ల్యూజె(ఐజేయు) దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కో కన్వీనర్ బేతమళ్ళ సహాదేవ్ డిమాండ్

**నేటి సాక్షి మహబూబాబాద్ నరసింహుల పేట భూక్యా రవినాయక్ జూన్ 09 :** దళిత విలేకరి గండమాల రోషయ్యనీ జేసిబి తో తొక్కించి చంపుతానని బెదిరించిన అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన బజ్జూరి భూపాల్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టియుడబ్ల్యూజె (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా దాడుల నియంత్రణ కమిటీ కో కన్వీనర్ బేతమళ్ళ సహాదేవ్ డిమాండ్ చేశారు. సోమవారం జర్నలిస్ట్ రోషయ్య పై జరిగిన ఘటనను అడిగి తెలుసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని అయ్యగారిపల్లి గ్రామ శివారులో మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్న సమయంలో జర్నలిస్ట్ వృత్తిలో భాగంగా జర్నలిస్టు రోశయ్య తన సెల్ ఫోన్ తో ఫోటోలు, వీడియోలు తీస్తున్న క్రమంలో మట్టిని అక్రమంగా తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన బజ్జూరి భూపాల్ రెడ్డి చెప్పలేని పదాజాలంతో అనుచిత వ్యాఖ్యలతో దూషించడమే కాకుండా బెదిరించి చేతితో దాడి చేసి జేసిబి యంత్రంతో తొక్కించి చంపుతామని దళిత జర్నలిస్ట్ రోషయ్యని బెదిరించిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని లేనియెడల జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో రోషయ్యకు న్యాయం జరిగేవరకు న్యాయ



పోరాటం చేస్తామని బేతమళ్ళ సహాదేవ్ హెచ్చరించారు.

# రైతులు భూభారతి రెవెన్యూ సదస్సులను వినియోగించు కోవాలి

## తహసిల్దార్ ముప్పు కృష్ణ

**నేటి సాక్షి: నల్లబెల్లి, జూన్ 9 :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో సోమవారం నాడు నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులలో కన్నరావుపేట గ్రామము నందు 350 దరఖాస్తులు, నందిగామ గ్రామము నందు 141 దరఖాస్తులు స్వీకరించనైనది. ఇందులో ఎక్కువగా లావునిపట్టా, సాధాబైనామా, వారసత్వం, డిజిటల్ సంతకం పెండింగ్, మిస్సింగ్ సర్వే నెంబర్, విస్తీర్ణం సవరణ మొదలైన వాటి గురించి రైతులు దరఖాస్తులు సమర్పించినారని తహసిల్దార్ ముప్పు కృష్ణ తెలిపారు.



# వేసవి చదువుల పంట ముగింపు కార్యక్రమం

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల్ జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని గువ్వల దీన్నే గ్రామంలో 45 రోజులు సమ్మర్ రెమిడీయల్ సెంటర్ ను నడిపించినటువంటి యూత్ నవీన్ కుమార్ కు మదర్స్ కమిటీ సభ్యులు మరియు సి ఆర్ పి ఎఫ్ కన్వీనర్ తిమ్మప్ప సమ్మర్ రెమిడీయల్ క్లాసెస్ తీసుకొని ఈ వేసవి సెలవుల్లో 45 రోజులు పాటు పిల్లకు పాఠాలు బోధించినటువంటి నవీన్ కుమార్ ను అభినందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : సమ్మర్ రెమిడీయల్ క్లాసెస్ ద్వారా పిల్లలకు ఓపికతో శ్రద్ధతో ఉదయం సాయంత్రం క్రమం తప్పకుండా గా పిల్లలకు పాఠాలు బోధించినటువంటి నవీన్ కుమార్ ను గురువారం మదర్స్ కమిటీ ఆధ్వర్యంలో మరియు సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు ఇలానే భవిష్యత్తులో కూడా పిల్లలకు సమ్మర్ రెమిడీయల్ క్లాసెస్ తీసుకొని మీ వంతు కృషి చేయాలని కోరారు



## ప్రభుత్వ పాఠశాలలో విద్యను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రధాన ఉపాధ్యాయులు ధర్మనాయక్




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్ అన్నారు. పట్టణంలోని ఈదులగూడలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మిర్యాలగూడ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ధర్మనాయక్ మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ఐఎఫ్ బి ద్వారా డిజిటల్ విద్యను, విద్యార్థులకు అందుబాటులో లైబ్రరీ ఉచిత పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు మరియు రుచికరమైన మధ్యాహ్న భోజనము, పదవ తరగతి విద్యార్థులు అల్పాహారం తదితర ప్రభుత్వ పథకాలను విద్యార్థులకు అందుబాటులో అందిస్తూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతుందని అన్నారు. కావున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణ కాంత్ నాయక్, ముంతాజ్ బేగం, తావుర్య, అనిత జ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, కాంతయ్య, స్వామి, భవాని, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**నేటి సాక్షి - ధర్మపురి ప్రతినిధి ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ధర్మపురి మండలం రాజారాం గ్రామానికి చెందిన బొల్లి పెద్ద లింగం గత ఆరు సంవత్సరాల నుంచి బీపీ షుగర్ వాతం వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.గత ఆరు నెలల నుండి వాటి తీవ్రత ఎక్కువై సతమతమవుతున్నాడు ఆదివారం రోజున రాత్రి 9 గంటల సమయంలో బయటకు వెళ్లి పురుగుల మందు తాగి ఇంటికి వచ్చి తన భార్యతో చెప్పినాడు. వెంటనే బంధువులు హుటాహుటిగా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి ఆసుపత్రికి తీసుకువచ్చినారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం రోజున ఉదయం 5 గంటల సమయంలో చనిపోయినాడు. ఇట్టి విషయంపై తన భార్య బుల్లి సత్తవ్వ ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది అని ఎస్ ఐ ఉదయ్ కుమార్ తెలిపారు



## అవమాన భారంతో యువకుడు ఆత్మహత్య



**నేటి సాక్షి నల్లబెల్లి, జూన్ 9:** అవమానభారంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది పోలీసులు గ్రామస్తుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కోల కొమురమ్మ అనే ఆమె ఆదివారం నాడు తన మేకను కోయటానికి జెల్ల శ్రీకాంత్, పత్రీ అశోక్ లను పిలువగా వారు మేకను కోసిన తరువాత జెల్ల శ్రీకాంత్ అతని చేతులకు అంటిన మేక రక్తాన్ని నీళ్ల తొట్టిలోని నీటితో చేతులను కడుగుతుండగా ఎందుకు చేతులు కడుగుతున్నావని కోల కొమురమ్మ.జెల్ల శ్రీకాంత్ ను బూతుమాటలు తిట్టి, పచ్చి బరిగ తో వీపు పైన కొట్టగా అవమానంతో మనస్తపం చెంది జెల్ల శ్రీకాంత్ తన ఇంట్లో ఉన్న పురుగుల మందు త్రాగి అస్వస్థతకి గురికాగా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటూ సోమవారం మరణించినాడు మృతుడి తల్లి జెల్ల లక్ష్మి పిర్యాదు మేరకు కోల కొమురమ్మ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి గోవర్ధన్ తెలిపారు.

## రేపటి ఉత్సవాలకు సర్వం సిద్ధం

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల్ జిల్లా కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో వెలసినటువంటి మారెమ్మ అవ్వ జాతర ఉత్సవాలు మంగళవారం నుంచి మొదలుకొని గురువారం వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని గ్రామ పెద్దలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు సోమవారం గ్రామంలో నూతనంగా నిర్మించిన మారెమ్మ అవ్వ గుడి నీ రంగు రంగు లైట్లతో మ-ుస్తాబు చేశారు మంగళవారం నుంచి మారెమ్మ అవ్వ జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అవుతున్న సందర్భంగా గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు యువకులు అందరు కలిసికట్టుగా ఈ ఉత్సవాలు జరుపుకోవాలని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలకు మారెమ్మ అవ్వ జాతర మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ మారెమ్మ అవ్వ ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు



## ప్రమాదాలు జరిగే స్థలాన్నీ పరిశీలించిన...




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హసన్ పర్తి పోలీసు ఇన్స్పెక్టర్ చెరాలు ప్రమాదాలు నివారించడానికి తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతం ఉనికిచర్ల రోడ్డు నిరూప్ నగర్ తండా నుండి సుబ్బయ్యపల్లి గ్రామానికి వెళ్ళు రహదారిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్, బి ని పరిశీలించమని కోరగా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు మరియు రాజు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు ప్రమాదం జరిగే ప్రాంతాన్ని సోమవారం పరిశీలించారు. ఈ రోడ్డు పై వాహన ప్రమాదాలను నీయంత్రించడానికి రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయవలసిందిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డిఈఈ) ఆర్, బి కి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు తెలపారు.